epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : సోమవారం - అక్టోబర్ 09-2023 పేజీలు : 5

## ఆకలి తీర్చండి సారూ..

### -రోడ్డెక్కిన ఎస్సీ హాస్టల్ బాలికలు



టీ మీడియా, అక్టోబర్ 8, చిట్యాల : జయశంకర్ జిల్లా చిట్యాలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహం విద్యార్థులు అల్పాహారం, అన్నం కోసం ఆదివారం ఉదయం రోడ్డెక్కారు. పిల్లలకు సరిపడా భోజనం అందించడం లేదని, తాము అర్ధాకలితో అలమటిస్తున్నామని నిరసన చేపట్టారు. తమకు అల్పారము, భోజనం అందించాలని, తమపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదనే కారణంగా ఇలా చేస్తున్నారని తెలిపారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని లేదని ఆరోపించారు. దీంతో తాము పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు తెలిపారు.

## ఏసీబీ జాయింట్ డైరెక్టర్ బదిలీ

### -బంజారాహిల్స్ స్టేషన్‌లో దాడులు కారణం
### -సిట్ చీఫ్‌గా ఉన్నప్పుడూ
### -ఆరునెల వ్యవధిలో రెండు విభాగాలకు



**టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్:** రాష్ట్రంలో మరొక ఐపీఎస్ బదిలీ తీవ్ర వివాదంగా మారింది. ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న సీనియర్ ఐపీఎస్ ఏఆర్ శ్రీనివాస్‌ను తెలంగాణ పోలీస్ అకాడమీకి బదిలీ చేయడంపై ప్రభుత్వంపై అనేక విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఇంతకీ ఏం జరిగింది? ఏఆర్ శ్రీనివాస్‌ను బదిలీ చేయడం, అదీ ఎన్నికల ముందు కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం (అక్టోబర్ 8) ఆయనను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

### వెనకాల ఏం జరిగింది?

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఏసీబీ దాడుల వ్యవహారమే ఏఆర్ శ్రీనివాస్ బదిలీకి కారణంగా విశ్వసనీయంగా తెలుస్తోంది. బంజారాహిల్స్ సీఐ నరేందర్‌తో పాటుగా ఎస్సై నవీన్ రెడ్డి మరొక హెూంగార్డ్.. ముగ్గురిని కూడా 24 గంటల పాటు విచారించిన ఏసీబి అధికారులు చివరకు 41 నోటీసులు ఇచ్చి పంపించారు. బంజారాహిల్స్‌లో ఉన్న ఒక పబ్ వ్యవహారంలో ఓనర్లను ఇబ్బంది పెట్టారన్న ఆరోపణల కింద సీఐ నరేందర్‌తో పాటుగా ఎస్సై నవీన్ రెడ్డిని దాదాపు 24 గంటల పాటు విచారించి వాళ్ళ స్టేట్మెంట్లు రికార్డు చేశారు. ఆ తర్వాత 41 నోటీసు ఇచ్చి 9వ తేదీన విచారణకు రావాలని కోరారు. బంజారాహిల్స్ లో జరిగిన ఏసీబి సోదాలే ఏఆర్ శ్రీనివాస్ బదిలీకి కారణంగా తెలుస్తుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హైదరాబాదులో అత్యంత కీలకమైన కాస్ట్లీ పోలీస్ స్టేషన్‌గా పేరొందిన బంజారాహిల్స్ పీసీపై ఏసీబి అధికారులు విచారణ జరపడం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. దాంతోనే ఈ కేసుని డైరెక్ట్ చేసిన ఏఆర్ శ్రీనివాస్‌ను బదిలీ చేసిందన్న విమర్శలు అయితే ప్రభుత్వం పై వస్తున్నాయి.

మిగతా 6లో....

# హస్తినలో కాంగ్రెస్ ఆశావహులు

### అధిష్ఠానం పెద్దల చుట్టూ ప్రదక్షిణలు




-మహిళలకు కనీసం 25 సీట్లు కావాలి
-34 సీట్లు కోరుతున్న బీసీ నేతలు
-10 సీట్లు కోరుతున్న 'కమ్మ' ఐక్య వేదిక

**టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్:**టికెట్ వస్తే చాలు.. సగం గెలిచినట్టే. అందుకోసం ఎంతకైనా తెగిద్దాం. ఇదీ ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ఆశావాహుల్లో నెలకొన్న భావన. టికెట్ల కోసం దరఖాస్తు చేసుకుని చేతులు దులుపుకోలేదు. ఎవరికివారుగా తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొందరు సామాజిక సమీకరణాలను తెరపైకి తెస్తుంటే, మరికొందరు పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి చేసిన పనిని గుర్తుచేస్తున్నారు. మొత్తంగా కులాలు, వర్గాలు, సంఘాల వారిగా టికెట్లు డిమాండ్ చేస్తూ హస్తినలో మంతనాలు సాగిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ప్రసన్నం చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. టికెట్లు డిమాండ్లు చేస్తున్నవారిలో ఎవరెవరు ఎన్ని సీట్లు డిమాండ్లు చేస్తున్నారో చూద్దాం..

### మహిళలకు కనీసం 25 సీట్లు కావాలి

గత నెలలో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లుకు పార్లమెంటులో ఆమోదముద్ర వేసిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా మహిళలకు సీట్ల కేటాయింపు పెంచాలన్న డిమాండ్ అన్ని పార్టీల్లోనూ పెరిగింది. ఇప్పటికిప్పుడు ఆ బిల్లు అమల్లోకి రాకపోయినా.. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ క్రమంలో తమకు కనీసం 25 సీట్లు కేటాయించాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు డిమాండ్ చేస్తున్నారు. బిల్లులో పొందుపర్చిన ప్రకారం 33 శాతం డిమాండ్ చేయడం లేదని, ఆ లెక్కన చూస్తే 119 నియోజకవర్గాలకు కనీసం 40 సీట్లు మహిళలకు కేటాయించాల్సి వస్తుందని ఆమె అంటున్నారు. గత ఎన్నికల్లో మహిళలకు 11 సీట్లు మాత్రమే కేటాయించారని, ఈ సారి ఆ సంఖ్యను 20-25 సీట్లకు పెంచాలని కోరుతున్నారు. అందులో 20 సీట్లు మహిళా కాంగ్రెస్ నేతలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో గెలవలేని సీట్లను మహిళలకు కేటాయించి, ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు వ్యవహరించరాదని కూడా కోరుతున్నారు. మహిళలు ప్రచారం చేయడానికి సైతం వీలుపడని గోషామహల్ సీటును తనకు కేటాయించినట్టు తెలిసిందని, తాను ఖైరతాబాద్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, అది కుదరనిపక్షంలో సికింద్రాబాద్ లేదా అంబర్‌పేటలో ఏదో ఒకటి ఇవ్వాలని కోరుతున్నానని ఆమె తెలిపారు. తనను కేవలం మహిళా కోటాలోనే కాదు, రాష్ట్రంలో అత్యధిక జనాభా కల్గిన 'ముదిరాజ్' సామాజికవర్గం కోణంలోనూ తనను పరిశీలించాలని అధిష్టానం పెద్దలకు చెబుతున్నారు.

### యూత్ కాంగ్రెస్‌కి 5 టికెట్లు

గత ఎన్నికల్లో ఓడిపోయిన మరుక్షణం నుంచే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతున్నది యూత్ కాంగ్రెస్ ఒక్కటేనని, కేసులను సైతం ఎదుర్కొంటూ పార్టీ కోసం కష్టపడ్డ తమకు కనీసం 5 సీట్లైనా కేటాయించాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. వారి డిమాండ్‌కు సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా మద్దతిస్తున్నారు. అంతేకాదు, వారికోసం ఆయన అధిష్టానం పెద్దలతో మంతనాలు కూడా సాగిస్తున్నారు. ఇక యూత్ కాంగ్రెస్ తెలంగాణ విభాగం అధ్యక్షులు శివసేనా రెడ్డి మాట్లాడుతూ.. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకు, మహిళలకు, ప్రాతినిధ్యం పెద్దగా లేని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని.. అందులో భాగంగానే తాము 5 టికెట్లు యూత్ కాంగ్రెస్ నుంచి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే మిగతా సీట్లలోనూ యువ నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నట్టు చెప్పారు. ప్రజలు కొత్త ముఖాలను కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని పెట్టినప్పుడు 40 మంది యూత్ కాంగ్రెస్ నేతలకు టికెట్లు ఇచ్చారని, అప్పుడు ఓడిపోయినా.. 1989లో మళ్లీ రెండోసారి టికెట్లు ఇస్తే 40 మంది గెలిచారని గుర్తుచేశారు. సర్వేలు ప్రామాణికం కాదని, నామినేషన్ వేసే ముందు బీ-ఫాం తీసుకున్నవాళ్లు సైతం గెలిచిన ఉదంతాలున్నాయని అన్నారు.

### 34 సీట్లు కోరుతున్న బీసీ నేతలు

రాష్ట్ర జనాభాలో 50 శాతం కంటే ఎక్కువగా బీసీలకు తగినంత ప్రాధాన్యత, ప్రాతినిధ్యం లేకపోతే బీసీ ఓట్లు కాంగ్రెస్‌కు ఎలా వస్తాయని బీసీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ పీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) చేసిన తీర్మానం ప్రకారం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 2 బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ లెక్కన మొత్తం 34 సీట్లు ఇవ్వాలని కోరుతున్నారు. ఇదే డిమాండ్‌ను నేరుగా అధిష్టానం పెద్దలను కలిసి చెప్పాలన్న ఉద్దేశంతో బీసీ నేతలంతా కలిసి హస్తినబాట పట్టినప్పటికీ.. పెద్దలు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడంతో వారం పది రోజులు నిరీక్షించి వెనుదిరిగారు. బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఆవేదన, అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ కళ్ల ముందే ఇతర పార్టీల నుంచి వచ్చి చేరే నేతల కోసం క్షణాల్లో అపాయింట్మెంట్లు ఖరారు చేసిన అధిష్టానం పెద్దలు, తమకు నిరాకరించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ సగం సీట్లను మించి గెలవలేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సమయంలో సైతం తెలంగాణలో సగం సీట్లను మించి రాలేదని గుర్తుచేస్తున్నారు. ఇందుక్కారణం బీసీ ఓటర్లు కాంగ్రెస్‌కు దూరం కావడమేనని, ఇప్పటికైనా అధిష్టానం మేల్కొనకపోతే ఉపయోగం ఉండదని అంటున్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కథ ముగిసిందని, బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తే బీసీ ఓటర్లు వెనక్కి తిరిగొచ్చే అవకాశం ఉందని బీసీ నేతలు సూత్రీకరిస్తున్నారు. బీసీల్లో కులాలవారిగా టికెట్ల డిమాండ్ కూడా పెరుగుతోంది. అత్యధిక జనాభా కల్గిన ముదిరాజ్ సామాజికవర్గం కనీసం 5-6 సీట్లు తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. వారితో పాటు పెరిక, గౌడ, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి సామాజికవర్గాలు తమ జనాభా సంఖ్య అనుసరించి లేదంటే తమ జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో టికెట్లు తమవారికి కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నారు.

మిగతా 6లో....

## తెలుగు సినీ పాత్రికేయ చరిత్ర

### పుస్తకాన్ని ఆవిష్కరించిన మెగాస్టార్



టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్: భారతీయ తొలి సినిమా పత్రిక విశేషాలు మొదలుకుని ఆ తర్వాత పరిణామ క్రమంలో పనిచేసిన అలనాటి సినీ జర్నలిస్టుల నుంచి నేటి సినీ జర్నలిస్టుల వరకు సమాచారాన్ని శోధించి, సేకరించి సీనియర్ సినీ జర్నలిస్ట్ వినాయకరావు రచించిన "తెలుగు సినీ పాత్రికేయ చరిత్ర" పుస్తకాన్ని మెగాస్టార్ చిరంజీవి ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ఈ పుస్తకాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, "నా కెరీర్ మొదట్నుంచి సినీ రచయితలు, జర్నలిస్టులతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. జర్నలిస్టుల పెన్నుకు ఉన్న పవర్ అంతాఇంతా కాదు. దాని ద్వారా ఎంత మంచి అయినా చెప్పొచ్చు. అయితే

మిగతా 5లో....

## మెరుపు వరదలతో తీవ్ర విషాదం..

### -ప్రాణ నష్టంపై సిక్కిం అధికారిక ప్రకటన



టీ మీడియా, అక్టోబర్ 8,సిక్కిం :ఈనాశ్య రాష్ట్రం సిక్కింలో మెరుపు వరదలు తీవ్ర విషాదాన్ని నింపాయి. తీస్తా నది వరదల్లో గల్లంతైన వారిలో 9 మంది ఆర్మీ జవాన్లు సహా 32 మంది మృతదేహాలను వెలికితీశారు. వరదల్లో గల్లంతైన మరో 100 మంది ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. వీరి కోసం ముమ్మర సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు సిక్కిం ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. ఈశాన్య రాష్ట్రం సిక్కింను అక్టోబర్ 4న ఆకస్మిక వరదలు (క్లౌడ్ బరస్ట్) ముంచెత్తాయి. కుంభవృష్టికి లాచెన్ లోయలోని తీస్తా నది ఉప్పొంగడంతో వరదలు బీభత్సం సృష్టించాయి.

మిగతా 5లో....

## సహచరులకు రోహిత్ శర్మ సూచన



టీ మీడియా, అక్టోబర్ 8, చెన్నై : వన్డే ప్రపంచ కప్ లాంటి మెగా టోర్నీల్లో వ్యక్తిగత రికార్డుల గురించి ఆలోచించ వద్దని సహచర క్రికెటర్లకు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సూచించారు. వ్యక్తిగత రికార్డులకు ఇది వేదిక కాదని వివరించారు. సమష్టిగా జట్టును విజయతీరాలకు చేర్చాలని పేర్కొన్నారు. ప్రతీ మ్యాచ్‌లోనూ జట్టును గెలిపించడంపైనే అందరూ దృష్టి సారించాలని చెప్పారు. కాగా, చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌కు తాము సిద్ధమైనట్లు రోహిత్ చెప్పారు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలలో ఒత్తిడి ఉండడం సహజమేనని చెప్పారు. అయితే, వాటిని ఎదుర్కొని నిలిచే సత్తా టీమిండియాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. జట్టులోని ప్రతీ సభ్యుడూ ఇలాంటి ఒత్తిడిని ఎదుర్కొని వచ్చిన వారేనని వివరించారు. ఫస్ట్ మ్యాచ్ లో ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు సీమర్లతో ఆడాలని భావిస్తున్నట్లు రోహిత్ శర్మ వివరించారు. అయితే, పిచ్ పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటామని రోహిత్ స్పష్టం చేశారు

మిగతా 6లో....

## ఆ ఎమ్మెల్యే ఎందుకు సైలెంట్

### -కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమై ఉంటుంది.?
### -పెడింగ్ లోనే నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్



**టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్:** మెజారిటీ నియోజకవర్గాల స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్.. నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ ఇంకా పెడింగ్ లోనే ఉంచారు. ఈ విషయం పై ఇప్పటివరకు అధిష్టానం ఎటు తేల్చకపోవడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల్లో ఇంకా టెన్షన్ పెరుగుతూనే ఉంది. నర్సాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,మహిళ కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మరెడ్డి మధ్య టికెట్ విషయంలో...టికెట్ విషయంలో ఆ ఎమ్మెల్యే ఎందుకు సైలెంట్ అయ్యాడబ్బా.. కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమై ఉంటుంది.?మొన్నటి వరకు హడావుడి చేసిన ఆ ఎమ్మెల్యే ఇప్పుడు సైలెంట్ అయ్యాడని తెలుస్తోంది. టికెట్ విషయంలో తగ్గదేలే అని చెప్పిన ఆయన ఇప్పుడు కొంత మెత్తపడినట్టు వార్తలు వస్తున్నాయి. ప్రగతి భవన్ పిలుపు వచ్చినప్పటి నుంచి చాలా నిదానంగా ఉంటున్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చలు జరుగుతున్నాయి. ఇంతంకీ ఎవరా ఎమ్మెల్యే..? ఆ నియోజకవర్గం ఏంటి.? తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే.ఇప్పటికే మెజారిటీ నియోజకవర్గాల స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్.. నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ ఇంకా పెడింగ్ లోనే ఉంచారు. ఈ విషయం పై ఇప్పటివరకు అధిష్టానం ఎటు తేల్చకపోవడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల్లో ఇంకా టెన్షన్ పెరుగుతూనే ఉంది. నర్సాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,మహిళ కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మరెడ్డి మధ్య టికెట్ విషయంలో తీవ్ర పోటీ ఉండడం వల్లే ఈ టికెట్ ను పెండింగ్ లో పెట్టింది అధిష్టానం. అయితే మొన్నటి వరకు ఎమ్మెల్యే వర్గం అసలు తగ్గకుండా తమ నేతకు టికెట్ ఇవ్వాల్సిందే అని నియోజకవర్గ వ్యాప్తంగా నానా హంగామా చేశారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.ఎమ్మెల్యేతో స్టేట్ మెంట్ లు ఇప్పించడం.. మంత్రి హరీష్ రావు ఇంటి వద్దకు వెళ్లి బల ప్రదర్శన చేయడం లాంటివి చేసిన విషయం తెలిసిందే. వీళ్ళు ఇంతలా హంగామా చేస్తున్న సునీత లక్ష్మరెడ్డి మాత్రం చాలా సైలెంట్‌గా ఉన్నారు. తన అనుచరులను కూడా తొందర

మిగతా 5లో....

## తెలంగాణలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర



**టీ మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ :** మరో రెండు నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో మూడ్రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్నారు. ఈ నెల 19 నుంచి 21 వరకు రాహుల్ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. ఈ పర్యటన తేదీలు ఖరారు కావాల్సి ఉంది. కాగా, రాహుల్ బస్సు యాత్రలో ఇతర కాంగ్రెస్ జాతీయ నేతలు కూడా పాల్గొనే అవకాశమున్నట్టు తెలుస్తోంది. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా ఈ బస్సు యాత్రలో పాల్గొనేలా ఒప్పించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ నెల 10న హైదరాబాదులో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర షెడ్యూల్, రూట్ మ్యాప్ పై స్పష్టత రానుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 6 గ్యారెంటీలను ప్రకటించడం తెలిసిందే. కర్ణాటక తరహాలో తెలంగాణలోనూ తమ గ్యారెంటీలు విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే, ఆరు గ్యారెంటీలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు రాహుల్ బస్సు యాత్ర తోడ్పడుతుందని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

## ఎమ్మెల్యే శంకర్ కాన్వాయ్‌పై డిటోనేటర్

### పోలీసులు అదుపులో నిందితుడు

టీ మీడియా, అక్టోబర్ 8,గోరంట్ల: ఎమ్మెల్యే, మాజీ మంత్రి శంకర్ నారాయణ కాన్వాయ్ పై డిటోనేటర్ విసిరాడో దుండగుడు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుడ్డం తండాకు శంకర్ నారాయణ వెళుతుండగా ఈ దాడి జరిగింది. డిటోనేటర్ పేలకపోవడంతో శంకర్ నారాయణ సురక్షితంగా బయటపడ్డారు.ఆయన కాన్వాయ్ లోని ఓ కారుపై ఆ డిటోనేటర్ పడింది. దీనిపై అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దాడికి యత్నించిన వ్యక్తి ఎవరన్న దానిపై విచారణ చేస్తున్నారు. నిందితుడు సోమందేపల్లి మండలం గుడిపల్లి వాసిగా తెలుస్తోంది. అతడు మద్యం మత్తులో డిటోనేటర్ విసిరినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.దీనిపై శంకర నారాయణ స్పందిస్తూ॥ఀ% ఈ దాడి హత్యాయత్నమేనని అన్నారు. ఎవరు చేయించారో తేలాలని చెప్పారు. ప్రజల్లో తనకు ఆదరణ పెరిగిపోతోందని, అందుకే అసూయతో దాడి చేశారని అన్నారు. కాగా, శంకర్ నారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గోరంట్ల మండల కేంద్రంలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.



## రూ. 5.83 కోట్ల పనులకు

### -మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు

**టి మీడియా, అక్టోబర్ 8,ఖమ్మం:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ లలో రూ. 5.83 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి, 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో రూ. 50 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్స్, 32వ డివిజన్ జహీర్‌పుర లో రూ.90 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో, రూ. 10 లక్షల సిడిపి నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 50వ డివిజన్ మామిళ్లగూడెంలో రూ.28.50 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 57వ డివిజన్ రమణగుట్ట ఎస్సి కాలనీ %డ% హనుమాన్ నగర్ నందు రూ.20 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, ఎస్డీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు, 7వ డివిజన్ టేకులపల్లి, లక్ష్మీ నగర్ నందు నిధులు ఎస్డీఎఫ్, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.1 కోటితో నిర్మించనున్న సీసీ రోడ్స్, సీసీ సైడ్ డ్రైన్స్, నిర్మాణ పనులకు, 8వ డివిజన్ గోపాలపురంలో ఎల్ఆర్ఎస్, సుడా నిధులు రూ.1.85 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధికి తీసుకొచ్చినన్ని నిధులు ఏ నియోజకవర్గంలో రాలేదు అని అన్నారు. ఇంకా చాలా అభివృద్ధి పనులు జరుగుతాయని, అన్ని పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఇక్కడ ఒక్కో గజం రూ.10 వెలు ఉందని, రానున్న రోజుల్లో రూ.20 వేలు అవుతుందని, అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిఈ లు నవ్య జ్యోతి, రంగారావు, కార్పొరేటర్లు సరస్వతి రవి నాయక్, రాపర్తి శరత్, పగడాల నాగరాజు, అబ్బాస్, పరశురాం, దోరేపల్లి రవి, దేవభక్తుని కిషోర్ బాబు, సురేష్ నాయక్, గొల్లపూడి హరికృష్ణ, ఆత్కూరి హనుమాన్, అధికారులు, డివిజన్ నాయకులుపాల్గొన్నారు.



## గడప గడప కు కాంగ్రెస్ గారెంటీ కార్డులు

### -రామసహాయం మాధవి రెడ్డి ఆధ్వర్యంలో

**టి మీడియా, అక్టోబర్ 8,కూసుమంచి :**
ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ,కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం వ్యాపితం గా గడప గడప కు కాంగ్రెస్ గారెంటీ కార్డుల కార్యక్రమం ఉద్యమ రూపం కొనసాగుతుందు, ఇందులో భాగం గా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం తుమ్మల తండా లో గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడప కు కాంగ్రెస్ ఆరు హామీల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు ములుకూరి మధుసూదన్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి గడప గడప కు వెళ్లి కాంగ్రెస్ ఆరు హామీలను వివరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే లా ఆశీర్వాదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యాక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్కు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ బాబు నాయక్,ఉపసర్పంచ్ తేజవత్ బాబు, తేజవత్ ఇమ్రాన్, శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తేజవత్ రామచంద్రు, తేజవత్ సత్తి, బానోత్ వాలి, రాగ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి, బత్తుల అంజయ్య, దండుగుల నర్సయ్య, కూసుమంచి మండల %ంఎ% సెల్ నాయకుడు పాల్గొన్నారు.



## అభివృద్ధికి అండగా నిలవాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 8, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ వంగా అనంతరెడ్డి గార్డెన్స్, మణికొండ పంచవటి కాలనీలో హైదరాబాద్ లో ఉంటున్న వనపర్తి ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భారీ ఎత్తున హాజరైన ఓటర్లు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్లలో వనపర్తి వందేళ్ల భవిష్యత్ నిర్మించాం. తాగునీటికి, సాగునీటికి లోటు లేకుండా తీర్చిదిద్దాం. లక్ష పై చిలుకు ఎకరాలకు సాగునీరు తీసుకువచ్చాం మరో 25 వేల ఎకరాలకు సాగునీరు రాబోతున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో దక్షిణ తెలంగాణ సస్యశ్యామలం. వనపర్తిలో మెడికల్ , ఇంజనీరింగ్, ఫిషరీస్, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల ఏర్పాటుతో విద్యారంగం బలోపేతం చేశాం. నూతనంగా నిర్మించబోయే ఐటీ టవర్ వనపర్తికి మరో ఐకాన్ గా నిలవనున్నది. సాగునీటి రాకతో వలసలు ఆగిపోయాయి .ఇతర రాష్ట్రాల నుండి పాలమూరుకు ఉపాధి కోసం వలసలు వస్తున్నారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్దిని గమనించండి. విద్య, వైద్యం, కరంటు, వ్యవసాయం, ఉపాధి రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించాం. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్.కేసీఆర్ నాయకత్వం మూలంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలి అన్నారు.

## అభివృద్ధికి ఆటంకంగా మారిన అటవీ శాఖ ఆంక్షలు



**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:** మండల అభివృద్ధికి ఆటంకంగా అటవీ శాఖ ఆంక్షలు విధించిందని దీనిని రుపు మపడనికి మండల కేంద్రంలోని జక్కు లచ్చవ్వ-బుచ్చయ్య ఆర్యవైశ్య భవనంలో ఆదివారం సేవ్ జన్నారం-అటవీశాఖ ఆంక్షలు తొలగించాలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ పేరిట విధించిన ఆంక్షల వలన దినదినము మండల అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. భారీ వాహనాలను అనుమంతిచక పోవడం వలన కూరగాయల అమ్ముకునే వారి నుండి ప్రతి ఒక్క వ్యాపారం దెబ్బతిన్నది. అంతేకాకుండా నిత్యావసర వస్తువుల పై ఆదనపు భారం పడుతుంది. అలాగే అటవీ శాఖ చెక్ పోస్ట్ ల వద్ద పర్యావరణ సెస్ పేరిట డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2012 సంవత్సరం లో ఏర్పాటు చేసిన కవ్వాల్ టైగర్ జోన్ లో 11 సంవత్సరాలు గడిచిన ఒక్క పులి కూడా ఆవాసం చేసుకోలేదు. అటువంటప్పుడు ఇన్ని ఆంక్షలు ఎందుకు..? ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో మన పిల్లల భవిష్యత్తు, మన ఊరు అంధకారం అయిపోతుందని అన్నారు. కావున అటవీశాఖ ఆదిలాబాద్, నిర్మల్ నుండి జన్నారం మీదుగా లక్షెటిపేట్ వరకు భారీ వాహనాల రాకపోకలపై నిషేధాన్ని పుర్తిగా ఎత్తివేయాలి.అటవీశాఖ చెక్ పోస్టులపై పర్యావరణ సెస్ పేరిట వసూళ్లను వెంటనే నిలిపివేయాలి.ప్రయాణికుల వాహనాల(కార్లు జీపులు, బస్సులు)ను రాత్రి సమయంలోను అనుమతించాలి. ఆర్ అండ్ బి రహదార్ల పై అటవిశాఖ ప్రజలకు ఎటువంటి ఆంక్షలు విధించకూడదని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు,రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, వాహన యజమానులు, యువకులు, పాల్గొన్నారు.

## ప్రమాద రహిత కాంపోజిట్ సిలిండర్లను ఉపయోగించుకోవాలి - అంకుర్



**టి మీడియా, అక్టోబర్ 8, హుజూర్ నగర్ :** ఇండేన్ గ్యాస్ నూతనంగా గృహ వినియోగదారుల కోసం ప్రవేశపెట్టిన 10 కేజీ కాంపోజిట్ సిలిండర్లు ప్రమాద రహితమని సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ అంకుర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ వాసుదేవ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో నూతన 10 కేజీ కాంపోజిట్ సిలిండలను వినియోగదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మనం వినియోగిస్తున్నటువంటి స్టీల్ బాడీ సిలిండర్లతో పోల్చుకుంటే ఈ నూతన కాంపోజిట్ సిలిండర్లు 50 శాతం తేలికైనవి, సిలిండర్ లో గ్యాస్ ఎంత శాతం ఉందో సిలిండర్ ని చూస్తూనే అంచనా వేయవచ్చు అని,ఈ నూతన కాంపోజిట్ సిలిండర్ మనోహరమైన రూపంతో రూపొందించబడిందని, ఈ నూతన కాంపోజిట్ సిలిండర్ మెటీరియల్ తో చేయబడింది కనుక తుప్పుపట్టే అవకాశం లేదు దీని కారణంగా వంట గదిలో ఎలాంటి మరకలు పడే అవకాశం ఉండదని, అగ్ని ప్రమాదాలను సైతం తట్టుకోగలిగే సామర్థ్యం కలిగిన మెటీరియల్ తో తయారు చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువ అని, మారుతున్న అవసరాలకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో ఈ కాంపోజిట్ సిలిండర్ తయారు చేయబడిందని, వినియోగదారులందరూ ఈ కాంపోజిట్ సిలిండర్లను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం శ్రీ వాసుదేవ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కవిత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. హుజూర్నగర్ నియోజకవర్గ గ్యాస్ వినియోగదారులు ఈ కాంపోజిట్ సిలిండర్లను వినియోగించుకోవాలని, సిలిండర్ కావాల్సిన వారు టీచర్స్ కాలనీ నందుగల తమ ఆఫీస్ నందు గానీ తమ గ్రామానికి వచ్చే మా ఏజెన్సీ డెలివరీ బాయ్స్ ని గాని సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# రూపాయి అడిగినా చెప్పండి..

**-బట్టలు ఊడదీయిస్తా..**

**-కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు**

**టి మీడియా, అక్టోబర్ 8,స్టేషన్‌ఘన్‌పూర్:** ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అధికార పార్టీ బీఆర్ఎస్ స్పీడు పెంచింది. భారత రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఇప్పటికే అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థులు వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ.. తమదైన శైలిలో దూసుకెళ్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు.. పార్టీ కార్యక్రమాలు, ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. తాజాగా.. బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి.. పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో హాట్ కామెంట్స్ చేశారు. సంక్షేమ పథకాల కోసం ఎవరికి లంచాలు ఇవ్వొద్దంటూ ప్రజలకు సూచించారు. ఎవరైనా రూపాయి అడిగినా చెప్పండి, బట్టలు ఊడదీయిస్తానంటూ కడియం ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తెలంగాణలో స్టేషన్ ఘన్‌పూర్‌ను నెం. 1గా మార్చుతానంటూ ఈ సందర్భంగా కడియం శ్రీహరి కార్యకర్తలకు హామీనిచ్చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో కడియం శ్రీహరి ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి.. కాంగ్రెస్ పార్టీపై కూడా విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అంటే అవినీతి, అక్రమాలు చేయడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు దోచుకోవడం, దాచుకోవడమే తెలుసని.. జాతీయ పార్టీకి ఒక్క జాతీయ విధానం కూడా లేదంటూ కడియం పేర్కొన్నారు. తెలంగాణ తరహా పథకాలు కర్ణాటకతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కే గ్యారంటీ లేదు, వారిచ్చే హామీలకు గ్యారంటీ ఉంటుందా? అంటూ కడియం ఫైర్ అయ్యారు. ఎవ్వరి మాటలు నమ్మవద్దని.. సీఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతున్నారంటూ పేర్కొన్నారు.

**కష్టమైన పరిస్థితులు.. రాజయ్య ఆవేదన..**



ఇదిలాఉంటే.. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేశవనగర్ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో మాట్లాడిన ఎమ్మెల్యే.. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు చూస్తే నేను నియోజకవర్గానికి రావాల్సిన అవకాశం లేదంటూ పేర్కొన్నారు. నియోజకవర్గంలో కష్టమైన పరిస్థితులు నడుస్తున్నాయని.. డప్పు కొట్టాలన్నా, ఫ్లెక్సీలు కట్టాలన్నా భయపడుతున్నారన్నారు. కోలాటమాడాలన్నా భయపడుతున్నారు.. ఎందుకు అభద్రత భావంలో ఉన్నారో అర్థం కావట్లేదన్నారు. ప్రస్తుతం తానే ఎమ్మెల్యేనని..అయినా ఇలాంటి పరిస్థితి ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ దక్కకపోవడంతో తాటికొండ రాజయ్య గత కొంత కాలం నుంచి అసంతృప్తితో ఉన్నారు. అధిష్టానం బుజ్జగించినా.. ఆయన పలు సందర్భాల్లో చేస్తున్న వ్యాఖ్యలు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి.



## మంత్రి హకీమ్ నివాసంలో సిబిఐ సోదాలు

**టి మీడియా, అక్టోబర్ 8,కోల్‌కతా :** పశ్చిమబెంగాల్ సీనియర్ మంత్రి ఫిర్హాద్ హకీమ్ నివాసంలో సిబిఐ దాడులు చేపడుతోంది. ఆదివారం ఉదయం నుండి మంత్రి నివాసంలో సిబిఐ సోదాలు నిర్వహిస్తున్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు. దక్షిణ కోల్‌కతాలోని చెట్లా ప్రాంతంలో హకీమ్ నివాసానికి కేంద్ర బలగాలతో పాటు పెద్ద సంఖ్యలో సిబిఐ అధికారులు చేరుకున్నట్లు వెల్లడించారు. ఇద్దరు సిబిఐ అధికారులు హకీమ్‌ను విచారిస్తున్నట్లు తెలిపారు. పురపాలక సంస్థ నియామకాల్లో అక్రమాలకు పాల్పడినట్లు సిబిఐ ఆరోపించింది.తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టిఎంసి)లో సీనియర్ నేత, పార్టీలో గణనీయమైన పట్టు ఉన్న హకీమ్ ప్రస్తుతం పట్టణాభివృద్ధి మరియు మునిసిపల్ వ్యవహారాల మంత్రిగా, కోల్‌కతా మేయర్‌గానూ కొనసాగుతున్నారు. సోదాలను వ్యతిరేకిస్తూ.. హకీమ్ మద్దతుదారులు ఆయన నివాసం ఎదుట నిరసన చేపట్టారు.ఇదే కేసుకు సంబంధించి గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) ఆహార శాఖ మంత్రి రథిన్ ఘోస్ నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టిన సంగతి తెలిసిందే. 2014 మరియు 2018 మధ్య కాలంలో రాష్ట్రంలోని వివిధ మునిసిపాలిటీల్లో సుమారు 1500 మందిని అక్రమంగా నియమించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి.



## అటవీశాఖలో నకిలీ అధికారి నిరుద్యోగుల నుంచి రూ.26 లక్షలకు టోకరా!..

**-నింధితుడుది మధిర మండలం సిరిపురం**

**టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్**
నిరుద్యోగ యువకులను టార్గెట్ చేస్తూ టాక్స్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఘరానా మోసాలకు పాల్పడుతున్నటువంటి నకిలీ అటవీ శాఖ ఆఫీసర్ను చర్లపల్లి పోలీసులు అరెస్టు చేశారు హైదరాబాద్ యూసఫ్ గూడా కు చెందిన కొనకంచి కిరణ్ కుమార్ అనే వ్యక్తి అ గతంలో ఖమ్మం అటవీ శాఖలో అవుట్సోర్సింగ్ లో పనిచేసేవాడు. ఖమ్మం జిల్లా మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన కిరణ్.. అనంతరం ఆ ఉద్యోగాన్ని మానేసి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో నకిలీ ఆఫీసర్ అవతారం ఎత్తాడు. నిరుద్యోగులను టార్గెట్ చేసి వారిని మోసం చేశాడు అతని వద్ద నుంచి అటవీశాఖ నకిలీ గుర్తింపు కార్డు యూనిఫామ్ బొమ్మ పిస్తోల్ తో సహా బైక్ సెల్ ఫోన్ కంప్యూటర్స్ ను స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.టాక్స్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తాను అంటూ చర్లపల్లి కి చెందిన బాధితుడు బోయిని సంతోషం కిరణ్ పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి.. ఆ తర్వాత ముఖం చాటేయడంతో తాను.. మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులపే ఆశ్రయించాడు. అనంతరం ఒక్కొక్కరిగా బాధితులు పోలీస్ స్టేషన్ కి క్యూ కట్టడంతో అసలు బండారం బయటకు వచ్చింది. సంతోష్ నుంచి రూ.4.5 లక్షలు వసూలు చేసినట్లుగా తెలిసింది. నిందితుడు కిరణ్ ని అదుపులోకి తీసుకున్న పోలీసులు చర్లపల్లి జైలుకు తరలించినట్లుగా వెల్లడించారు.బొమ్మ తుపాకీతో కట్టెల లోడుతో వెళు న్నటువంటి వాహనాలను ఆపి వసూళ్లకు పాల్పడుతూ 26 లక్షల రూపాయలను వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ విధంగా నకిలీ అటవీశాఖ అధికారిగా అవతారం ఎత్తి పెద్ద మొత్తంలో డప్పులను వసూలు చేశాడు.




## జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటు

**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:**
జిల్లా సరిహద్దుల వద్ద పోలీస్ చెక్పోస్టను ఏర్పాటు చేసినట్లు జన్నారం ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు రామగుండం కమిషనరేట్ ఆదేశాల మేరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని కలమడుగు, ఇందన్ పెల్లి గ్రామ సరిహద్దుల వద్ద పోలీస్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు వద్ద 24 గంటలు సిబ్బంది విధులు నిర్వహిస్తూ వచ్చి పోయే వాహనాలను అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని అన్నారు.



## అభివృద్ధికి ఆటంకంగా మారిన అటవీ శాఖ ఆంక్షలు

**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:**
మండల అభివృద్ధికి ఆటంకంగా అటవీ శాఖ ఆంక్షలు విధించిందని దీనిని రుపు మపడనికి మండల కేంద్రంలోని జక్కు లచ్చవ్వ-బుచ్చయ్య ఆర్యవైశ్య భవనంలో ఆదివారం సేవ్ జన్నారం-అటవీశాఖ ఆంక్షలు తొలగించాలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ పేరిట విధించిన ఆంక్షల వలన దినదినము మండల అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. భారీ వాహనాలను అనుమంతిచక పోవడం వలన కూరగాయల అమ్ముకునే వారి నుండి ప్రతి ఒక్క వ్యాపారం దెబ్బతిన్నది. అంతేకాకుండా నిత్యావసర వస్తువుల పై ఆదనపు భారం పడుతుంది. అలాగే అటవీ శాఖ చెక్ పోస్ట్ ల వద్ద పర్యావరణ సెస్ పేరిట డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.2012 సంవత్సరం లో ఏర్పాటు చేసిన కవ్వాల్ టైగర్ జోన్ లో 11 సంవత్సరాలు గడిచిన ఒక్క పులి కూడా ఆవాసం చేసుకోలేదు.అటువంటప్పుడు ఇన్ని ఆంక్షలు ఎందుకు..? ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో మన పిల్లల భవిష్యత్తు, మన ఊరు అంధకారం అయిపోతుందని అన్నారు. కావున అటవీశాఖ ఆదిలాబాద్, నిర్మల్ నుండి జన్నారం మీదుగా లక్షెటిపేట్ వరకు భారీ వాహనాల రాకపోకలపై నిషేధాన్ని పుర్తిగా ఎత్తివేయాలి.అటవీశాఖ చెక్ పోస్టులపై పర్యావరణ సెస్ పేరిట వసూళ్లను వెంటనే నిలిపివేయాలి.ప్రయాణికుల వాహనాల(కార్లు జీపులు, బస్సులు)ను రాత్రి సమయంలోను అనుమతించాలి. ఆర్ అండ్ బి రహదార్ల పై అటవిశాఖ ప్రజలకు ఎటువంటి ఆంక్షలు విధించకూడదని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు,రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, వాహన యజమానులు, యువకులు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## కమ్మరి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

- జడ్పిటిసి ఎన్.రాజశేఖర్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 8, అడ్డాకుల:**
దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధి కాటవరం గ్రామ వాస్తవ్యురాలు కమ్మరి లక్ష్మమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం స్వర్గస్తులైనారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న జెడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, మృతురాలి కుటుంబ సభ్యులకు రూ,5,000 /- ఆర్థిక సాయం పంపించడం జరిగింది.స్థానిక నాయకులు మృతురాలు స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండన్న, యువ నాయకులు సుదర్శన్, వడ్డే శ్రీరాములు, శ్రీనివాస చారి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో తాటి,ఈత చెట్ల పంపకం సమావేశం

**టి మీడియా, అక్టోబర్ 8, హుజూర్ నగర్ :** హుజూర్నగర్ పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వర దేవాలయం నందు ఆదివారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో తాటి ఈత చెట్ల పంపకం సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశంలో గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్ ని శివాలయ కమిటీ చైర్మన్ నియమితులైనందుకు గౌడ సంఘం తరపున శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. శివాలయ గుడి ఏర్పడిన దగ్గర నుండి బీసీ సామాజిక వర్గాన్ని చెందిన వ్యక్తి అయినా శ్రీ బెల్లంకొండ అమర్ గౌడ్ ఉండటం అనేది మన గౌడ జాతికే ఒక గొప్ప గౌరవం అవకాశం గా భావించాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అమర్ గౌడ్ ని గౌడ జాతికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్స్ బెల్లంకొండ చిరంజీవి గౌడ్, తండు **ఉపేందర్ గౌడ్, సోమ గాని రామ్మూర్తి గౌడ్, ఐల, ప్రభాకర్ గౌడ్, గౌడ యువజన సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

## పర్యావరణ సేస్ ను వెంటనే నిలిపివేయాలి - కోడి సృజన్




**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:**
పర్యావరణ సెసను వెంటనే నిలిపివేయాలని మంచిర్యాల జిల్లా సమతా సైనిక్ దళ్ ఉపాధ్యక్షుడు కోడి సృజన్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ఫ్లకార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడుతూ జన్నారం మండల ప్రజలు, నిత్యం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో తిరిగే వాహనదారులపై భారంపడేలా విధిస్తున్న పర్యావరణ సెస్ ను వెంటనే నిలిపివేయాలని ప్రజల, వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.



## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం

**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:**
మండలంలోని కవ్వాల్ గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఆదివారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ కవ్వాల్ గ్రామంలో తిరుగుతూ ముందుగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తదనంతరం నాయకులు తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి మన అభ్యర్థి భూక్య జాన్సన్ నాయకులు భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫజల్ ఖాన్ , మున్వర్అలీ ఖాన్, దినేష్ నాయక్ ,కలిరాం, రాజలింగు, ముత్తన్న, కార్యకర్తలుపాల్గొన్నారు.

## బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలి

- కోడూరు చంద్రయ్య



**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:**
బిజెపి ,కాంగ్రెస్ పార్టీలు జరగనున్న ఎన్నికలలో బీసీలకు 50 శాతం టికెట్లు కేటాయించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. ఆదివారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా ఎదగకుండా అణిచివేస్తూ వస్తున్న పార్టీలు కాంగ్రెస్ , బిజెపి పార్టీ లని, రాష్ట్రంలో బీసీ ఉద్యమం తీవ్రంగా కొనసాగుతుందని ఈ పరిస్థితుల్లో అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇస్తామని ప్రకటిస్తూ వస్తున్నాయని అదేవిధంగా బీసీలకు టికెట్లు కేటాయించడంలో కూడా పారదర్శకత ప్రదర్శించాలని రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో 50% అనగా సుమారు 60 టికెట్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ పద్ధతిలో పార్టీలు నడుచుకుంటే బీసీలకు న్యాయం జరుగుతుందని లేదంటే వచ్చే ఎన్నికలలో బీసీలు తమ ఓటు ద్వారా సరైన తీర్పు ఇచ్చి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. ఇట్టి విషయాన్ని గ్రహించి రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకులు బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించవలసిందిగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తరపున చంద్రయ్య కోరారు.

## అతివేగంతో ఆటో బోల్తాపడి ఒకరు మృతి

**టీ మీడియా, అక్టోబర్ 8, జన్నారం:**
అతివేగంతో వస్తున్న ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మృతుడు బోర్లకుంట కొండయ్య 47 గంగన్నపేట్ ఉట్నూర్ వాసిగా గుర్తించగా సమాచారం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసు వారికి ఫిర్యాదు చేయగా



జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కొండయ్య వృత్తి నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో లక్షెట్టిపేట నుండి ఆటోలో వస్తుండగా మార్గమధ్యంలో మండలంలోని తపాలాపూర్ గ్రామం వద్ద ఆటో అతివేగంతో ముంగటి వాహనాన్ని దాటే ఖమ్మంలో అదుపుతప్పి రోడ్డు కుడి వైపు ఉన్న చెట్టును ఢీ కొట్టిందని కొండయ్య తలకు తీవ్రమైన దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారని, ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా వారికి గాయాలయ్యాయని అతివేగంతో ఆటో నడిపి నా భర్త మృతి కారణమైన కటకం గంగన్న అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిందని తెలియజేశారు.

## ఇజ్రాయిల్‌కు విమాన సర్వీసులు నిలిపివేసిన ఎయిరిండియా

**టీ మీడియా, అక్టోబర్ 8, న్యూఢిల్లీ :**
ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణంతో పలు దేశాలకు చెందిన విమానయాన సంస్థలు విమానాలను పరిమితం చేశాయి. . భారత్ నుంచి అక్కడికి రాకపోకలు సాగించే విమానాలను వారంపాటు రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా ఆదివారం ప్రకటించింది. 'ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా.. టెల్ అవీవ్‌కు రాకపోకలు సాగించే ఎయిర్ ఇండియా విమానాలను అక్టోబరు 14 వరకు నిలిపివేస్తున్నాం' అని ఎయిరిండియా ప్రతినిధి తెలిపారు. ఇప్పటికే టికెట్లు కన్ఫర్మ్ అయిన ప్రయాణికులకు అన్ని రకాల సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. శనివారం కూడా టెల్ అవీవ్‌కు రాకపోకలు సాగించే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసిన సంగతి తెలిసిందే. జర్మన్ ఎయిర్‌లైన్స్ లుఫ్తాన్సాతో సహా పలు సంస్థలు విమానాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. లుఫ్తాన్స్, స్విస్ ఎయిర్, టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో పాటు పలు అంతర్జాతీయ సంస్థలు కూడా విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి.

## సహచరులకు రోహిత్ శర్మ సూచన

**టీ మీడియా, అక్టోబర్ 8, చెన్నై :**
వన్డే ప్రపంచ కప్ లాంటి మెగా టోర్నీల్లో వ్యక్తిగత రికార్డుల గురించి ఆలోచించ వద్దని సహచర క్రికెటర్లకు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సూచించారు. వ్యక్తిగత రికార్డులకు ఇది వేదిక కాదని వివరించారు. సమష్టిగా జట్టును విజయతీరాలకు చేర్చాలని పేర్కొన్నారు. ప్రతీ మ్యాచ్‌లోనూ జట్టును గెలిపించడంపైనే అందరూ దృష్టి సారించాలని చెప్పారు. కాగా, చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌కు తాము సిద్ధమైనట్లు రోహిత్ చెప్పారు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలలో ఒత్తిడి ఉండడం సహజమేనని చెప్పారు. అయితే, వాటిని ఎదుర్కొని నిలిచే సత్తా టీమిండియాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. జట్టులోని ప్రతీ సభ్యుడూ ఇలాంటి ఒత్తిడిని ఎదుర్కొని వచ్చిన వారేనని వివరించారు. ఫస్ట్ మ్యాచ్ లో ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు సీమర్లతో ఆడాలని భావిస్తున్నట్లు రోహిత్ శర్మ వివరించారు. అయితే, పిచ్ పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటామని రోహిత్ స్పష్టం చేశారు



## ఆధునూతన చేపల మార్కెట్ నిర్మిస్తాం

**-ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 8,నల్లగొండ :**
దశాబ్దాల కాలంగా చేపల విక్రయానికి సరియైన మార్కెట్ లేక ఎండనక, వాననక రోడ్లపై విక్రయిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు ప్రత్యేకంగా చేపల మార్కెట్ నిర్మిస్తామని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ గంగపుత్ర ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి చెందిన దాదాపు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మత్స్యకారుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతో మత్స్యకారులు ఆర్థికంగా బల పడ్డారన్నారు. నల్లగొండ పట్టణంలో చేపలు విక్రయించడానికి ఆధునిక వసతులతో చేపల మార్కెట్ నిర్మిస్తామని హామీనిచ్చారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం గౌరవ అధ్యక్షుడు సింగం రామ్మోహన్, అధ్యక్షుడు మునసు ప్రసన్న, వడ్డెపోయిన ఆంజ నేయులు,మంగలిపల్లి శంకర్, గుండు అంజయ్య, సింగం శ్రీనివాస్, అంబటి అనురాధ, సుగుణమ్మ, గంగుల హిమరాణి, అంబటి గంగాభవాని, శబరి, పద్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## దళితబంధు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే కిశోర్ కుమార్**

**టీ మీడియా, అక్టోబర్ 8,సూర్యాపేట :** దళితబంధు పథకం అనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థికంగా దళితులను బలోపేతం చేసేందుకే సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం రూపొందించారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. తిరుమలగిరి పట్టణంలోని నివాసంలో నాగారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన దళితబంధు లబ్ధిదారులతో దళిత బంధు పథకంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత బంధు కింద మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి ఆర్థిక సహాయం అందజేస్తున్న పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. దళితుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. పది లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీతో లబ్ధి దారులకు అందజేస్తున్నామని వీటిని దళితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నచ్చిన యూనిట్లను ఎంపిక చేసుకొని ఆర్థికంగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## మహిళపై చిరుత దాడి



**టీ మీడియా, అక్టోబర్ 8,వెదరుకుప్పం (చిత్తూరు) :**
వెదరుకుప్పం మండలం ఎర్రగుంటపల్లెలో క్వారీ వద్ద మహిళపై చిరుత దాడి చేసింది. దీంతో బాధితురాలు పెద్దగా కేకలు వేశారు. వెంటనే చిరుత పులి అటవీ ప్రాంతంలోకి పారిపోయింది. ఇక చిరుత దాడిలో గాయపడిన మహిళను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అయితే చిరుత దాడి ఘటనతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు గ్రామంలోకి వస్తుందేమోనని భయపడిపోతున్నారు. పొలాలకు వెళు న్న సమయంలో దాడి చేస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. చిరుత పులిని త్వరగా బంధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన మేఘారెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 8, పెద్దమందడి:** పెద్దమందడి మండల పరిధిలోని చిన్న మందడి గ్రామానికి చెందిన నందేమోని లక్ష్మి భర్త సతేన్న కిడ్నీలు పాడై



అనారోగ్యంతో మరణించారు. గ్రామ కాంగ్రెస్ నేతలు పెద్దమందడి ఎంపీపీ తుడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా, మానవతా దృక్పథంతో స్పందించిన నేత దహణసంస్కారాల నిమిత్తం మేఘన్న భరోసా పథకంలి క్రింద రూ,5000/-ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇట్టి సహాయాన్ని మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నేతలు అధ్యక్షుడు ఎం.రవి, ఉప సర్పంచ్ డి.శ్రీనివాస్ యాదవ్, జె బాలకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ కురుమూర్తి,వాకిటి రవి. కె.సురేష్ గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ నెంబర్ హమ్మద్, ఎం.రమేష్, ఏ.గోవిందు, కొమ్ము సాయిలు, వి.వెంకటస్వామి రాములు, కురుమూర్తి పాల్గొన్నారు.

# 2,000ను దాటిన భూకంప మృతుల సంఖ్య



**టీ మీడియా, అక్టోబర్ 8,ఇస్లామాబాద్ :**
పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌ను వణికించిన బలమైన భూకంపాల వల్ల మృతుల సంఖ్య భారీగా పెరిగినట్లు తాలిబన్ ప్రతినిధి ఆదివారం ప్రకటించారు. మృతుల సంఖ్య 2,000కు చేరుకుందని అన్నారు. పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లో శనివారం 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపం, అనంతరం బలమైన ప్రకంపనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సుమారు 320 మంది మరణించారని, వేలాది మంది గాయపడ్డారని జాతీయ విపత్తు సంస్థ తెలిపింది. హెరాత్ ప్రావిన్స్ జెండా జాన్ జిల్లాలోని నాలుగు గ్రామాలు భూంకంపం దాటికి ప్రభావితమయ్యాయని విపత్తు అధికార ప్రతినిధి మహ్మద్ అబ్దుల్లా జాన్ తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని ప్రపంచ ఆరోగ్య సంస్థ క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించేందుకు 12 అంబులెన్స్‌లను ఆ గ్రామాలకు పంపినట్లు పేర్కొన్నారు. హెరాత్‌లో టెలిఫోన్ కనెక్షన్లు తెగిపోయాయని, ప్రభావిత ప్రాంతాల నుండి వివరాలు అందడం లేదని అన్నారు. ఐక్యరాజ్యన మితి అందించిన ప్రాథమిక గణాంకాల ప్రకారం.. 465 ఇళు ్లు ధ్వంసం కాగా, మరో 135 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని అన్నారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయారని, సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. దీంతో మృతుల సంఖ్య భారీగాపెరిగే అవకాశం ఉందని ఐరాస, స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు.గతేడాది జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన భయంకరమైన భూకంపంలో దాదాపు 1,000 మంది మరణించారు. దాదాపు 10,000 మంది నిరాశ్రయులయ్యారు. ఆ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.9గా నమోదైంది. ఈ ఏడాది మార్చిలో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ సరిహద్దుల్లో 6.5 తీవ్రతతో సంభవించిన భూకంపం వల్ల 13 మంది చనిపోయారు.

# ఆదిత్య ఎల్ 1 కోసం కీలక ఆపరేషన్ : ఇస్రో




**టీ మీడియా, అక్టోబర్ 8,బెంగళూరు :**
ఆదిత్య ఎల్1ను సరైన మార్గంలో ఉంచేందుకు కీలక ఆపరేషన్ నిర్వహించినట్లు ఇస్రో ఆదివారం ప్రకటించింది. స్పేస్ క్రాఫ్ట్ లోని ఇంజన్లను 16 సెకన్ల పాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్ (టిసిఎం) ని నిర్వహించినటు తెలిపింది. సెప్టెంబర్ 19న ప్రదర్శించిన ట్రాన్-లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ (టిఎల్ 1 ) ట్రాక్ చేసిన తర్వాత దాని మార్గాన్ని సరిచేసేందుకు మాన్యువర్ అవసరమని భావించినట్లు ఇస్రో ఎక్స్ (ట్విటర్)లో పేర్కొంది.ఎల్ 1 చుట్టూ ఉన్న హాలో కక్ష్యలో నౌకను ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించిన మార్గంలో నౌకను ఉంచేందుకు టిసిఎం చేపట్టినట్లు తెలిపింది. ఆదిత్య ఎల్ 1 ముందుకు సాగుతోందని, మరికొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ అన్ చేయబడుతుందని ఇస్రో పోస్ట్ చేసింది. అంతరిక్ష నౌక ఆరోగ్యంగా ఉందని.. కీలక గమ్యస్థానానికి చేరుకుంటోందని పేర్కొంది. సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 సూర్యుడికి, భూమికి మధ్య 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉండే ఎల్ 1 పాయింట్ వద్దకు వెళ్తోంది. ఇప్పటికే 9 లక్షల కిలోమీటర్ల వరకు ఉండే భూమి గురుత్వాకర్షణ శక్తిని నౌక తప్పించుకుని ముందుకెళ్లింది.ఆదిత్య ఎల్ 1 సైంటిఫిక్ డేటాను సేకరించడం కూడా ప్రారంభించింది. ఎస్‌టిఇపిఎస్ (సుప్రా థర్మల్ మరియు ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్) పరికరం యొక్క సెన్సార్‌లు భూమి నుండి 50,000 కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న సుప్రా-థర్మల్ మరియు ఎనర్జిటిక్ అయాన్‌లు మరియు ఎలక్ట్రాన్‌లను కొలవడం ప్రారంభించాయి. ఈ డేటా భూమిచుట్టూ ఉన్న కణాల ప్రవర్తనను విశ్లేషించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# కార్యకర్తల కష్టంతోనే పదవులు



**-రైతు బిడ్డగా రైతు కష్టాలు తెలుసు**

**- మంచి మెజార్టీతో గెలిపించుకుందాం**

**-ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ**

**టీ మీడియా, అక్టోబర్ 8,కొణిజర్ల :** మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుంటేనే కేసీఆర్ వద్ద మనందరి గౌరవం మరింతగా పెరుగుతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొణిజర్ల మండలం తీగల బంజారలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొణిజర్ల మండలం మంచి అవగాహన ఉన్న మండలమని, గతంలో తనకి ఈ మండలం నుంచి మంచి మెజార్టీ వచ్చిన విషయాన్ని నామ గుర్తు చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూడా గట్టి నాయకత్వం ఉన్న ఈ మండలం నుంచి మదన్ లాల్ కు బ్రహ్మాండమైన మెజార్టీ రావాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కష్టం వల్లనే నేడు మనందరికీ పదవులు దక్కాయన్న సంగతి మరువకూడదని, కార్యకర్తలే మన బలం... బలగమని నామ చెప్పారు. రైతు బిడ్డగా తనకు అన్నదాతల కష్టాలన్నీ తెలుసని, దేశంలో ఏ రాష్ట్రంలో లేవిధంగా సీఎం కేసీఆర్ రైతు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. రైతు బంధు కింద 73 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం చరిత్ర అన్నారు. మాయ, మోసపు మాటలు నమ్మి, నష్టపోవద్దని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యమన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. త్వరలోనే సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి అవుతుందని, తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంటలు పుష్కలంగా పండుతాయని నామ అన్నారు. ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణా సీఎం కావడం మనందరి అదృష్టమని,ఆయన నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యమన్నారు. మదన్ లాల్ ను మంచి మెజార్టీ తో గెపించుకోవడం ద్వారా మన గౌరవం మరింత ఇనుమడిస్తుందన్నారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే సేవ చేసుకుని ,నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జెట్పీటీసీ పోట్ల కవిత, పోట్ల శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి,చల్లా మోహన్ రావు, సర్పంచ్ అఫ్జల్ బీ, మాధవరావు, బండారు కృష్ణ, బోడపోతుల బాబు, పాముల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్, జడ మల్లేష్, పోసుల శ్రీనివాసరావు, సాయిని నర్సయ్య, చల్లగొండ రమేష్, లాల్ సింగ్, మాలోత్ రామదాస్ , చల్లా నరసింహారావు, అనుమోలు శ్రీను, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్లు, గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 62 మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు..!

**-80కి పైగా స్థానాల్లో ఒక అభిప్రాయానికి**

**టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్ :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు 62 నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కసరత్తులో భాగంగా ఇప్పటికే ఓసారి సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ.. వంద నియోజకవర్గాలపై పరిశీలన చేసి 80కి పైగా స్థానాల్లో ఒక అభిప్రాయానికి వచ్చింది. అందులో 60కి పైగా నియోజకవర్గాల్లో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. మిగిలిన వాటిలో రెండు, మూడు పేర్లను ఎంపిక చేసింది. అయితే వీటిలో 25కు పైగా సీట్లలో ఎంపికపై అభ్యంతరాలు రావడంతో ఆయా నియోజకవర్గాల్లో ఫ్లాష్ సర్వేలు నిర్వహిస్తున్నారు. పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆధ్వర్యంలో ఒక్కొక్కటి చొప్పున మూడు సంస్థలు ఈ ఫ్లాష్ సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఈ మూడు సర్వేలను



క్రోడీకరించి.. సామాజిక సమతుల్యతను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేపట్టాలని స్క్రీనింగ్ కమిటీ భావిస్తోంది. కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని ఓబీసీ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. కనీసం 35 సీట్లు ఇవ్వాలని అధిష్ఠానానికి ఇప్పటికే వినతి పత్రాలు అందజేశారు. సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కమ్మ సామాజిక వర్గ నేతలు కూడా కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. గత నెల 22న నిర్వహించిన కమిటీ సమావేశంలో దాదాపు 80కుపైగా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## ప్రమాద బాధితులకు యువత చేయూత

**టీ మీడియా, అక్టోబర్ 8, పెద్దమందడి:**
ప్రమాదాలలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కావలి వెంకటయ్య, రూ,3000, నక్క రాములు రూ,3000 అనే బాధితులకు మద్దిగట్ల గ్రామ టీ ఎం ఆర్ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం చేసి చేయూతనందించారు. ప్రమాదాల బారినబడి కుటుంబ పోషణ కోసం పనిచేసుకోలేకున్నామని, మందుల కొరకు సైతం ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఉన్నాయని బాధితులు వాపోడంతో అందుకు స్పందించిన టిఎంఆర్ యువజన సంఘం యువకులు వారికి ఆర్థిక సహాయం చేసి చేయుతగా నిలిచారు. ఇకపై ఏదైనా సహాయం అవసరం ఉన్న మేము అందుబాటులో ఉంటామని వారు బాధితులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో పెంటన్న, కృష్ణయ్య యాదవ్, శివరాం, ,మొగులయ్య, మల్లికార్జున్, నరేష్ గౌడ్, **రాము, రాజేష్, శేఖర్, బాలకృష్ణ, వెంకటేష్ గౌడ్, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.**








## జనవరి 17 వరకు తానే సుప్రీం

**-డప్పు కొట్టాలన్నా భయపడుతున్నారు**

**-ఎమ్మెల్యే రాజయ్య**

**టి మీడియా, అక్టోబర్ 8, స్టేషన్‌ఘన్‌పూర్ :** ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి తానే సుప్రీం అని వ్యాఖ్యానించారు. జనవరి 17 వరకు తానే ఎమ్మెల్యేనని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు చూస్తుంటే తాను నియోజకవర్గానికి రావాల్సిన అవసరం లేదని అనిపిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో కష్టమైన పరిస్థితులు ఉన్నాయని.. ఫ్లెక్సీలు కట్టాలన్నా, డప్పు కొట్టాలన్నా, కొలాటమాడాలన్నా భయపడుతున్నారని చెప్పారు. కొంతమంది ఎందుకు అభద్రత భావంతో ఉన్నారో అర్థం కావడం లేదని రాజయ్య తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని కేశవనగర్‌లో గ్రామ పంచాయతీ భవనాన్ని రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పార్టీ నేతలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. రాజయ్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నియోజకవర్గంలో కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల మంత్రి కేటీఆర్ సమక్షంలో కడియం శ్రీహరితో రాజయ్య **కలిసిపోయారు. అయినా రాజయ్యలో అసంతృప్తి చల్లారలేదని ఈ వ్యాఖ్యలను బట్టి తెలుస్తుందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు.**



## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**టీ మీడియా, అక్టోబర్ 8, ఖిల్లా ఘనపురం:** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞ రెడ్డి ఆద్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ములుగు లో 889 కోట్లతో సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలతో ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో తదనంతరం భారీ, ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనుజ్ఞ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం జరిగింది అని తెలిపారు. మోడీ గిరిజనులకు చేస్తున్న పథకాలు నచ్చి దాదాపు 300 మంది బీజేపీ పార్టీలో చేరడం హర్షించదగ్గ విషయం అని వారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు అందరూ తప్పకుండా బీజేపీ పార్టీకి మద్దతు ఇవ్వాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చి బాబు గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న, మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, మండల ఉపాధ్యక్షులు దశరథ్, సత్య నారాయణ, గోపి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవి నాయక్, మండల యువ మోర్చ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మహిళ మోర్చా నాయకురాలు ఈదమ్మ , శాంతమ్మ , కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, భద్రయ్య, కేశన్న ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర

**టీ మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ :** మరో రెండు నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో మూడ్రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్నారు. ఈ నెల 19 నుంచి 21 వరకు రాహుల్ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. ఈ పర్యటన తేదీలు ఖరారు కావాల్సి ఉంది. కాగా, రాహుల్ బస్సు యాత్రలో ఇతర కాంగ్రెస్ జాతీయ నేతలు కూడా పాల్గొనే అవకాశమున్నట్టు తెలుస్తోంది. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా ఈ బస్సు యాత్రలో పాల్గొనేలా ఒప్పించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ నెల 10న హైదరాబాదులో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర షెడ్యూల్, రూట్ మ్యాప్ పై స్పష్టత రానుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 6 గ్యారెంటీలను ప్రకటించడం తెలిసిందే. కర్ణాటక తరహాలో తెలంగాణలోనూ తమ గ్యారెంటీలు విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే, ఆరు గ్యారెంటీలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు రాహుల్ బస్సు యాత్ర తోడ్పడుతుందని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.



## మృతుని పార్థివ దేహానికి నివాళి అర్పించిన సిడిసి చైర్మన్

**టీ మీడియా, అక్టోబర్ 8, కొత్తకోట :** కొత్తకోట మండలంలోని పాలెం గ్రామానికి చెందిన లంకల వెంకటయ్య అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందగా, సీడీసి చైర్మెన్ బీసం చెన్నకేశవ రెడ్డి తో, పాటు న్యాయవాది అలీం ,పాలుగోన్నారు. పెద్ది రవి, శ్రీశైలం యాదవ్, చందు, పెద్ది బాల్ నాగన్న, పెద్ది రాజు, సంద శివ, అంజి, సంద గోపాల్, సంద చిన్న,తోలు ఊసేన్, సంద రామకృష్ణ తదితరులు పాల్గొనీ మృతి చెందిన లంకల వెంకటయ్య పార్థివ దేహానికి పూలమాల సమర్పించి నివాళి అర్పించినారు. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనో ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ది రవి, శ్రీశైలం యాదవ్, చందు, పెద్ది బాలు నాగన్న, పెద్ది రాజు, సంద శివ, అంజి, సంద గోపాల్, సంద చిన్న, తోలు ఉసెన్, సంద రామకృష్ణ, తదితరులు పాలుగోన్నారు.

## పలు నూతన భవనాలను ఆవిష్కరించిన మంత్రి

**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 8, ఖిల్లా ఘనపురం:** ఖిల్లా ఘనపురం మండల మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు రిజర్వాయర్ మరియు సర్వ వర్గ సామాజిక భవనం ప్రాథమిక వ్యవసాయ సహకార భవనం, ఇతర రోడ్డు విస్తరణ శంకుస్థాపనలు చేయడంతో పాటు వారు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య గ్రామ సర్పంచ్ వెంకటరమణ ఎంపీపీ కృష్ణ నాయక్ జెడ్పిటిసి సామ్యా నాయక్ సింగిల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ క్యామా రాజు బాల ఆంజనేయులు గౌడ్ బెస్త గోపాల్ బండారి యాదగిరి నరేందర్ బాబు గోవర్ధన్ రెడ్డి శరత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## రాజధాని బస్సులో మంటలు..

**-క్షణాల్లో దగ్ధం,పక్కనే పెట్రోల్ బంకు..**

**టి మీడియా, అక్టోబర్ 8,జగిత్యాల:** జిల్లా కోరుట్ల ఆర్టీసీ బస్సు డిపోలో ప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తు రాజధాని ఏసీ బస్సులో మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధం అయింది. హైదరాబాద్ నుండి జగిత్యాలకు ప్రయాణీకులను తరలించిన తరువాత డిజిల్ కోసం డిపోకు బస్సును తీసుకెళ్లారు. డిపోలోని బంకు వద్ద బస్సును నిలిపివేసిన డ్రైవర్ బయటకు వెళ్లిపోయారు. ఆ తరువాత బంకు సిబ్బంది డిజిల్ ఫిల్ చేసిన కొద్ది సేపటికి అకస్మాత్తుగా బస్సులోపల నుండి మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన ఆర్టీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్ ను రప్పించి మంటలు ఆర్పడంతో భారీ ప్రమాదం తప్పింది.



## లింగాల కరుణమ్మకు ఎంపీ నామ నివాళి

**టి మీడియా, అక్టోబర్ 8,మధిర:**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం మధిర మార్కెట్ యార్డ్ లో జరిగిన జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ గారి మాతృమూర్తి లింగాల కరుణమ్మ గారి సంస్మరణ సభలో పాల్గొని, ఘనంగా నివాలర్పించారు . కరుణమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపారు. కమల్ రాజ్ గారిని, వారి కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కరుణమ్మ ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థి%శీ%చారు.కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, నాయకులు మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, కరివేద సుధాకర్, కౌన్సిలర్ వెన్నంశెట్టి అప్పారావు, రైతు నాయకులు చావా వేణు , పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , నామ సేవా సమితి నుంచి చీకటి రాంబాబు, ఎస్ .నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కమిషన్ల బంద్ గా మారిన దళిత బంధు

**- మండవ వెంకటేశ్వర్లు గౌడ్**

**టి మీడియా, అక్టోబర్ 8, గరిడేపల్లి రూరల్ :** అనర్హులకు దళిత బంధు ఇవ్వడాన్ని నిరసిస్తూ.. గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామంలో అనర్హులకు సర్పంచ్ బినామీలకు దళిత బంధు ఇవ్వడం పట్ల గ్రామ దళితులు బగ్గుమన్నారు. రోడ్లపై కొచ్చి పెద్ద ఎత్తున కేసీఆర్ ప్రభుత్వానికి ,ఎమ్మెల్యే సైదిరెడ్డి, గ్రామ సర్పంచ్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గ్రామ ప్రధాన దారుల వెంట ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాలలో ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇస్తానని వాగ్దానం చేసిన కేసీఆర్ ప్రభుత్వం కొంతమందికే అది కూడా బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామ సర్పంచ్ బినామీలకు ఎమ్మెల్యే అనుచరులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వం చాటలో తౌడు పెట్టి కుక్కలకు కోట్లాట పెట్టిన విధంగా కొద్దిమందికే దళిత బంద్ ఇచ్చి దళితులందరి మధ్య చిచ్చు పెట్టాడని విమర్శించారు. దళిత బంధు రాబందుల పథకంగా మారిందని ఎద్దేవా చేశారు. తాల్లా మల్కాపురం గ్రామంలో సర్పంచ్ బినామీలకు ఇచ్చిన దళిత బంధు యూనిట్లను రద్దుచేసి గ్రామ సభ ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ ధర్నా ర్యాలీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికూటి బాబు, తెలుగుదేశం రైతు సంఘం అధ్యక్షులు వట్టికూటి అంజయ్య గౌడ్, తెలుగుదేశం బీసీ సెల్ మండల అధ్యక్షులు వట్టికూటి లింగయ్య గౌడ్ ,మండవ శేషయ్య ,పెండెం ధనమూర్తి లు సంఘీభావం తెలిపారు.



## ప్రముఖులను కలిసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**టీ మీడియా, అక్టోబర్ 8, భద్రాచలం :**టౌన్ వివిధ ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసిన భద్రాచలం ఎన్నికల ఇన్చార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , అభ్యర్థి తెల్లం వెంకట్రావు,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించి భద్రాచలం అభివృద్ధికి ప్రముఖులంతా దోహదపడాలి : ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల రిఛార్జ్ శ్రీ తాతా మధుసూదన్ ప్రముఖ విద్యా సంస్థ అధినేత డాక్టర్. కె. అబ్రహం నిభద్రాచలంమర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ , బిఆర్ఎస్పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గారు.. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు ని గెలిపించాలని వారిని కోరారు.. భద్రాచలం టౌన్ ప్రముఖ వ్యాపారస్తులు కల్కి పుల్లారావు గారిని మరియు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బలపరిచిన పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు గారిని గెలిపించాలని కోరిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ భద్రాచలం టౌన్ ప్రముఖ వ్యాపారస్తులు హరిచంద్ర నాయక్ గారి ఆహ్వానం మేరకు వారి నివాసంలో అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గార్లు.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు గారిని గెలిపించి భద్రాచలం అభివృద్ధికి దోహదం చేయాలని వారు కోరారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు గారి మేనల్లుడు ముత్యాల వీరభద్రరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం ఎన్నికల ఇన్చార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు, అభ్యర్థి తెల్లం వెంకట్రావు గారు ఈ సందర్భంగా వారిని బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా పై టీమ్ ఇండియా విజయం



**-అర్థశతకాలతో రాణించిన కోహ్లీ, రాహుల్**

టి మీడియా, అక్టోబర్ 8,చెన్నై :వన్డే ప్రపంచకప్ 2023లో టీమ్ఇండియా శుభారంభం చేసింది. చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 200 పరుగుల లక్ష్యాన్ని 41.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (97 నాటౌట్‌బీ 115 బంతుల్లో 8 ఫోర్లు, 2సిక్సర్లు), విరాట్ కోహ్లీ (85బీ 116 బంతుల్లో 6 ఫోర్లు) లు అర్ధశతకాలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్ వుడ్ మూడు, మిచెల్ స్టార్క్ ఓ వికెట్ తీశాడు. ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టుకు వరుస షాక్‌లు తగిలాయి. స్కోరు బోర్డు పై రెండు పరుగులు చేరాయో లేదో మూడు వికెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ లు డకౌట్లు అయ్యారు. అయితే.. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ లు ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. మొదట వికెట్ల పడకుండా అడ్డుకున్న ఈ జోడి క్రీజులో నిలదొక్కుకున్న తరువాత వేగం పెంచింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ 75 బంతుల్లో కేఎల్ రాహుల్ 72 బంతుల్లో అర్ధశతకాలను పూర్తి చేసుకున్నారు. అనంతరం వేగం పెంచారు. అయితే.. శతకం దిశగా సాగుతున్న కోహ్లీని జోష్ హేజిల్ వుడ్ ఔట్ చేశాడు. విరాట్ కోహ్లీ-కేఎల్ రాహుల్ జోడి నాలుగో వికెట్‌కు 165 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును విజయతీరాలకు చేర్చారు. మిగిలిన పనిని హార్ధిక్ పాండ్యతో కలిసి కేఎల్ రాహుల్ పూర్తి చేశాడు.

# డిసిసి అధ్యక్షులు ఒంటెద్దు పోకడలు మానుకోవాలి

**- వర్గాలను రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదు**

**- మనందరం కలిసికట్టుగా పని చేసుకుపోదాం**

**- జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్**



**టీ మీడియా, అక్టోబర్ 8, పెబ్బేరు:** పెబ్బేరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ విలేకరుల సమావేశంలో కొందరిపై చేసిన వ్యాఖ్యలను జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న కౌన్సిలర్లకు మండల మాజీ ప్రజా ప్రతినిధులకు నాయకులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కేవలం తనకు అనుకూలంగా ఉన్న నాయకులను మాత్రమే పిలుచుకొని సమావేశాలు నిర్వహించుకోవడం మీకు తగదు అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షహోదాలో ఉన్న మీరు ఇరువర్గాలను రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మాత్రమే సమాచారం ఇస్తున్నారని డిసిసి హోదాలో ఉండి ఎవరికి తెలియకుండా హడావిడిగా పార్టీ కార్యక్రమాలు పద్ధతి కాదన్నారు మీరు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అధికార పార్టీని కౌంటర్ చేయవలసింది పోయి మన పార్టీ నాయకులనే పత్రికల ద్వారా దుమ్మెత్తిపోయడమేంటని ప్రశ్నించారు. ఒకవేళ పార్టీలో ఆటుపోట్లు ఉంటే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మందలించి క్రమశిక్షణ చర్యలు చేపట్టవచ్చని దాన్ని మేము స్వాగతిస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా పార్టీకి పని చేసుకు పోదామని, పార్టీకి ఎవరు అతీతులు కారని సూచించారు. ఇక టికెట్ల విషయంలో మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉందని అది పార్టీని అవమానించినట్టుగా ఉందన్నారు. ఆ స్థాయి మీది కాదన్నారు. గతంలో కూడా మండల స్థాయిలో ఉన్న బిఎల్ఎ అందరూ కష్టపడి ఓట్ల సవరణ చేపడితే కేవలం మీకు అనుకూలంగా ఉన్న నాయకులను వెంటబెట్టుకొని వెళ్లి తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడమేంటని హెచ్చరించినా నీతీరు మార్చుకో లేదన్నారు మనం మనం గొడవపడి మూడవ వానికి లాభం చేకూర్చేలా ఉంది నీ పనితీరు అన్నారు. ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు మండల నాయకులు తెలియకుండా వర్గాలు చేసుకుంటూ పోతే వనపర్తి నియోజకవర్గం లో ఉన్న ఏడు మండలాల నాయకులను సమన్వయం చేసుకొని గాంధీభవన్ వెళ్లి రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కు భారీ ఎత్తున తమరిపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా బీసీసెల్ నాయకులు రాములు యాదవ్, ఎస్సీ సెల్ మాజీ కోశాధికారి ధూపం సర్వేష్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కంచిరావుపల్లి గ్రామ అధ్యక్షులు రాములు, బిఎల్ఏ విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ లకు సామాజిక వృత్తి భాధ్యతను కల్పించాలి

**- మన్సూర్ అలీ**



**టి మీడియా, అక్టోబర్ 8, హుజూర్ నగర్ :** హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పద్మశాలి కళ్యాణ మండపం నందు హుజూర్నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ అధ్యక్షతన ఆదివారం హుజూర్నగర్ మండల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూర్యాపేట జిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి భుజంగరావు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఆర్ఎంపీ పి ఎం పి లపై చిన్న చూపు చూస్తూ 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 2015 సంవత్సరంలో విడుదల చేసిన జీవో నెంబర్ 428 ని సవరించి దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విడుదల చేసిన జీవో నెంబర్ 429 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్.ఎం.పి పిఎంపి గ్రామీణ వైద్యులకు కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి పరీక్షలు నిర్వహించాలని, సామాజిక వృత్తి భద్రతను కల్పించాలని అన్నారు. హుజూర్నగర్ డివిజనల్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయవద్దని నేమ్ బోర్డ్స్ బెడ్స్ ఏర్పాటు చేయవద్దని వైద్య ఆరోగ్యశాఖ నియమ నిబంధనలను పాటించాలని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావాలని, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని, అంతకుముందు ఇటీవల కాలంలో మరణించిన ఆర్.ఎం.పి పిఎంపీలఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. సంఘ సభ్యులకు ఐడికార్డ్స్ ఇన్సూరెన్స్ కార్డులు అందించినారు .ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు,దొంతగాని శ్రీధర్, వివిధ గ్రామాల ఆర్ఎంపీ,పిఎంపి, వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీర జవాన్ కు అశ్రు నివాళి

**జనసంద్రంగా అంతిమయాత్ర**

**సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు**

**పార్థీవ దేహానికి**

**నివాళులర్పించిన కలెక్టర్, సీ.పీ**



**టి మీడియా, అక్టోబర్ 8,బోధన్ :** నిజామాబాద్ జిల్లా సాలూర మండలం కుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ (32) మృతదేహం ఆదివారం ఉదయం స్వగ్రామానికి చేరుకుంది. సిక్కిం రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా తీస్తా నది ఉధృతరూపం దాల్చి సంభవించిన వరదల్లో లాన్స్ నాయక్ హోదాలో పని చేస్తున్న ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ గల్లంతై మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. గల్లంతైన జవాన్ల ఆచూకీ కోసం జరిపిన గాలింపు చర్యల్లో గంగాప్రసాద్ మృతదేహం గురువారం లభ్యమవగా, మృతదేహానికి పోస్టుమార్థం నిర్వహించిన మీదట ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు తరలించారు. అక్కడి నుండి ఆదివారం ఉదయం స్వగ్రామమైన కుమ్మన్ పల్లికి ఆర్మీ జవాన్ పార్థీవదేహం చేరుకుంది. సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ శివారు నుండి కుమ్మన్ పల్లి వరకు వేలాది మంది అంతిమ యాత్రలో పాల్గొని వీర జవాన్ కు అశ్రు నివాళులర్పించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, ఆర్మీ ఆఫీసర్లు, ఇతర ఉన్నతాధికారులు అంత్యక్రియల్లో పాల్గొని గంగాప్రసాద్ పార్థీవదేహం పై పుష్పగుచ్చాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అంతకుముందు బాధిత కుటుంబ సభ్యులను కలెక్టర్ ప్రభృతులు పరామర్శించి ఓదార్చారు. కాగా, గంగాప్రసాద్ అంతిమ యాత్ర బోధన్ నుండి కుమ్మన్ పల్లి వరకు ఇసుక వేస్తే రాలనంతగా అశేష జనవాహినితో నిండిపోయి రహదారి మొత్తం జనసంద్రంగా మారింది. గంగా ప్రసాద్ అమర్ హై నినాదాలు హోరెత్తాయి. త్రివర్ణ పతాకాలు చేతబూని వేలాది మంది స్వచ్ఛందంగా మోటార్ సైకిళ్లపై ర్యాలీగా అంతిమ యాత్రలో పాల్గొని వీర జవాన్ కు కన్నీటి వీడ్కోలు పలికారు. దారి పొడుగునా రోడ్డుకు ఇరువైపులా చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా కులమతాలకు అతీతంగా బారులు తీరిన ప్రజలు వీర జవాన్ పార్థీవదేహంపై పూలు చల్లుతూ అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు. అమర్ రహే గంగాప్రసాద్, జోహార్ గంగాప్రసాద్ నినాదాల నడుమ అంతిమ యాత్ర సాగింది. జవాన్ గంగాప్రసాద్ మృతదేహానికి ఆర్మీ అధికారులు సైనిక లాంఛనాలతో నివాళు లర్పించారు. గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల్లో అదనపు డీసీపీ జయరాం, జిల్లా సైనిక సంక్షేమ ఇంచార్జ్ అధికారి రమేష్, బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బీరం

**- దాదాపు 300 మంది కి ఉద్యోగం**

**కల్పిస్తూ జీఓ విడుదల**

**- గత 20 సంవత్సరాల పాలన లో సాధ్యం కానిది**

**- చేసి చూపించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 8, చిన్నంబావి:** చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాల కు చెందిన శ్రీశైలం ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయి నిర్వాసితులు గా మిగిలిన ప్రతి కుటుంబానికి ఉద్యోగ కల్పన కోసం అహర్నిశలు కృషిచేసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ,మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలం గా శ్రీ శైలం నిర్వాసితుల చిరకాల కోరిక సీఎం కేసీఆర్ 98 జీవో క్రమ బద్ధీకరిస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయమన్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కోరిక నెరవేర్చినందుకు కొల్లాపూర్ ప్రజల రుణం తీర్చినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేకం గా కృతజ్ఞతలు తెలియజేశారు.దశల వారీ గా నిర్వాసితులకు ఉద్యోగ కల్పన చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం నిర్వాసితులకు న్యాయం చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే గా తిరిగి బీరం హర్షవర్ధన్ రెడ్డి,ని గెలిపించాలని కోరారు.కార్యక్రమం లో ఎంపీపీ తో పాటు ఉమ్మడి మండల వ్యవహారాల బాధ్యులు, పెద్దమారు సర్పంచ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి,బి.ఆర్.యస్.పార్టీ మండల సీనియర్ నాయకులు చిన్నారెడ్డి,శ్రీధర్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,అయ్యవారి పల్లి సర్పంచ్ రామస్వామి, వివిధ గ్రామాల నాయకులు, శివారెడ్డి,ఆనంద్ యాదవ్, నరసింహ,మధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## కార్పొరేటర్ పల్లా రోజ్ లీన సాల్మన్ రాజు జన్మదిన వేడుకలు

**టీ మీడియా, అక్టోబర్ 8,ఖమ్మం :** బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గౌరవ కార్పొరేటర్ పల్లా రోజ్ లీన సాల్మన్ రాజు జన్మదిన వేడుకలను పార్శి బంధం సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అమరగని వెంకన్న , ప్రధాన కార్యదర్శి అల్లం దుర్గారావు , నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా , నగర ప్రచార కార్యదర్శి పాల్వంచ కృష్ణ , డివిజన్ ఉపాధ్యక్షులు సిద్ధ సాహెబ్ , గడ్డం శ్రీను , మహిళా కార్యదర్శి పాల్వంచ విజయ , ముఖ్య నాయకులు మండే శ్రీను , పెమ్మసాని వెంకటేశ్వర్లు , శీలం నాగయ్య , కుక్కల కొండలు , భోగ గిరి , హెలైనా , జ్యోతి , గలం మణి , చాంద్ పాషా , తిరుమల రావు , శ్రీను , భద్రం , లావణ్య , పావని , శ్రీదేవి , మీరా , రాధా , హరి , కోటి , రాము , వెంకటేష్ , అశోక్ , పిట్టల తిరుమల్ రావు , నరసింహ , చారి , శివ , రామకృష్ణ , అంగన్వాడి టీచర్లు సునీత , మణి , విజయలక్ష్మి , ఆశా వర్కర్లు శశిరేఖ , సునీత , ఆర్పీలు నాజియా , రేష్మ , అత్తమ్మ , కృష్ణవేణి , మున్సిపల్ సిబ్బంది మరియు కార్యకర్తలు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది



## ఇళ్ల స్థలాల పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే

**- ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 8, వనపర్తి బ్యూరో :** నందిపేట గ్రామంలో 87 మంది లబ్ధిదారులకు డిప్పు ద్వారా ఎంపిక చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను ఆదివారం అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మూసాపేట మండలం నందిపేట గ్రామంలోని 87 మంది లబ్ధిదారులకు డిప్పు ద్వారా ఎంపిక చేసిన ఇళ్ల స్థలాల పట్టాలను లబ్ధిదారులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి . అనంతరం 20 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసిండింగ్స్ అందజేయడం జరిగినది.



## దమ్మపేటలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

**టీ మీడియా, అక్టోబర్ 8, దమ్మపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పలు గ్రామాలకు సంబంధించిన బి ఆర్ ఎస్ సి నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనము ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఒక కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు తెలియజేసి పార్టీ బలపరచాలని నాయకులకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో సొంగ ఏసుమని, తిరువీధుల జేమ్స్, బుద్దే కోటేశ్వరరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు వర్థంతి సభ

**టీ మీడియా, అక్టోబర్ 8, ములుగు బూర్యో :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వర్లు వారి 13 వ వర్ధంతి సభ ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో వంకా రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ యొక్క సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి హాజరై వారు మాట్లాడుతూ గుర్రం వెంకటేశ్వర్లు ఎక్కడో పుట్టి ఈ ప్రాంతానికి వచ్చి సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సిపిఎం పార్టీ లో చేరి అంచెలంచెలుగా ఎదిగి రెండు సార్లు మండల కార్యదర్శి గా పనిచేసి భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు పనిచేసి ఈ ప్రాంతంలో గిరిజనులకు, పేదప్రజల కోసం ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండి నడిపించారని అన్నారు . ఈ మండలంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు .గుర్రం వెంకటేశ్వర్లు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, గుర్రం వెంకటేశ్వర్లు వారి సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం పుల్లారావు, ఆదినారాయణ, పోశాలు, సత్యం, చిరంజీవి, ఇర్ప శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వంగవీటి పెళ్లి ముహూర్తం ఖరారు

**టీ మీడియా, అక్టోబర్ 8,విజయవాడ:**
కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా వారసుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా కృష్ణ పెళ్లికి ముహూర్తం ఖరారు అయింది. పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురానికి చెందిన జక్కం బాబ్జి శ్రీమతి అమ్మాణిల కుమార్తె పుష్పవల్లితో సెప్టెంబర్ 3వ తేదీన నిశ్చితార్థమైన విషయం తెలిసిందే. ఇప్పుడు వారి వివాహ ముహూర్తం ఖరారైంది. ఈనెల 22వ తేదీన విజయవాడ సమీపంలోని పోరంకిలోని మురళి రిసార్ట్‌లో వంగవీటి రాధాకృష్ణ, పుష్పవల్లిల వివాహం రాత్రి 7.59 గంటలకు జరగనుంది. కాగా ప్రస్తుతం వంగవీటి రాధాకఅష్ణ పెళ్లి కార్డు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వంగవీటి రాధా కృష్ణ విజయవాడ తూర్పు నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ తరపున తొలిసారి 2004లో గెలిచారు. 2009లో కూడా ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగి ఉంటే గెలిచి ఉండేవారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారించినా వినకుండా అప్పట్లో చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఆయన టీడీపీలో కొనసాగుతున్నారు.

## సిటీలో మొదటి 'టీ' ఏటీఏం ప్రారంభం!

**టీ మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్:**
నగరంలోని మొదటిసారిగా 'మనుషుల అవసరం లేకుండానే కృత్రిమ మేధస్సుతో పనిచేసే 'టీ' ఏటీఏంను ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ వేదికగా ప్రారంభించారు. నగరానికి చెందిన జెమ్ ఓపెన్‌క్యూబ్ సంస్థ ఆధ్వర్యంలో వెండింగ్ టెక్నాలజీలో నూతన ఒరవడితో రూపొందించిన ఈ 'టీ' ఏటీఏంను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి టీఎస్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వేద రజిని హాజరై, వినూత్నంగా తయారు చేసిన ఈ సాంకేతికతను అభినందించారు.ఈ సందర్భంగా జెమ్ ఓపెన్‌క్యూబ్ సీఈఓ పి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి మూలలో డబ్ల్యూటీసీ మెషీన్‌లను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం కేవలం లక్షా 67 వేల రూపాయలకే లభ్యమయ్యే కాఫీ, లెమన్ టీ, బాదం పాలు, బిస్కెట్‌లతో సహా మంచి నీటి బాటిల్‌లను అందించే 'డిజిటల్ చాయ్ ' లేదా 'చాయ్ ఏటీఎం' గా పిలువబడే ఈ యంత్రాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశామన్నారు. జెమ్ ఓపెన్‌క్యూబ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, ప్రకాష్ వేలుపుల, త్రిలోచన్ దువా, తారక రంగ రెడ్డి, వెకంట్రామిరెడ్డి, శ్యామ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## మణిపూర్‌లో పేలుడు..

### -సిఆర్‌పిఎఫ్ జవాన్, మహిళకు గాయాలు

**టీ మీడియా, అక్టోబర్ 8,ఇంఫాల్ :** మణిపూర్‌లో హింసాత్మాక ఘటనలు కొనసాగుతున్నాయి. మంత్రి నివాసం ఎదుట జరిగిన పేలుడులో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) జవాన్, ఓ మహిళ గాయపడినట్లు అధికారులు ఆదివారం ప్రకటించారు. రాజధాని ఇంఫాల్‌లో శనివారం రాత్రి ఈ ఘటన జరిగిందని అన్నారు. మోటార్ సైకిల్‌పై వచ్చిన గుర్తు తెలియని దుండగులు పంచాయతీరాజ్, గ్రామీణాభివఅద్ధి శాఖ మంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ నివాసం గేటు వద్ద గ్రెనేడ్‌ను విసిరినట్లు తెలిపారు. ఈ పేలుడులో మంత్రి నివాసం ఎదుట విధులు నిర్వహిస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్ చేతికి స్వల్పగాయాలయ్యాయని అన్నారు. స్థానిక మహిళ కూడా గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని అన్నారు.



## చత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**టీ మీడియా, అక్టోబర్ 8, వనపర్తి బ్యూరో :** చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకుడై 350 సంవత్సరాలు అయిన సందర్భంగా జయంతి సందర్భంగా అలంపూర్ లో మాంటిసోరి పాఠశాల యందు నిర్వహించిన సాగర రథయాత్ర సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ, ఎంపీ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి పాల్గొన్నారు.అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ లో నిర్వహించిన శివాజీ మహారాజ్ రథయాత్ర డీకే అరుణమ్మ ఈ సభలో పాల్గొన్న మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ఈ సందర్భంగా మాట్లాడుతూ చత్రపతి శివాజీ హిందుత్వం కోసం సనాతన ధర్మం కోసం ఎంతగానో పోరాడారు. హిందూ ధర్మాన్ని ముందుకు తేవడం కోసం 50 సంవత్సరాలలో ఆయన 27 యుద్ధాలకు పైగా చేశారు అని ఆయన ఆశలను ప్రతి ఒక్క హిందువు స్మరించుకొని ఆయన యొక్క ఆశలను స్ఫూర్తిగా ముందుకు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి అలంపూర్ పఠన అధ్యక్షులు నాగమద్దిలేటి, అలంపూర్ సీనియర్ నాయకులు కూడా వెళ్లి చిన్న మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జలగారి అశోక్ , జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి ,రాష్ట్రఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నాగేంద్ర యాదవ్, మండల అధ్యక్షులు జగన్మోహన్ , శేఖర్ రామకృష్ణ, జగదీష్ ,నరసింహ, పిడుగు వెంకటేష్ ,మురళి సంజీవరెడ్డి, నరసింహ శెట్టి జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్ ,జిల్లా ఉపాధ్యక్షుడు జమిచేడ ఆనంద్ తదితరులు ఉన్నారు.

# వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేయడమే లక్ష్యం



### - ఘనంగా జనసేన కార్యాలయం ప్రారంభోత్సవం

### - నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు

**టీ మీడియా, అక్టోబర్ 8, వనపర్తి బ్యూరో**
: వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో ఆదివారం రోజు జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభ కార్యక్రమం పూర్తి చేసుకొని అక్కడి నుంచి జన సైనికులతో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌక్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తదనంతరం అక్కడి నుంచి తిరిగి ర్యాలీగా పార్టీ కార్యాలయం చేరుకొని క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం జరుపుకున్నట్టు జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ భవిష్యత్తు రాజకీయాల పైన జనసేన పార్టీ రాబోయే ఎన్నికలలో వెళ్లాల్సిన విధానం, వచ్చే ఎన్నికల్లో పోటిలో కచ్చితంగా నిలిపే విధంగా జనసేన మండల నాయకులకు, పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదిగే దిశగా తగు కార్యచరణ రూపొందించడం జరిగిందనీ దానికి తగినట్లు అన్ని మండల కమిటీలు నియమించడం పూర్తి అయ్యిందనీ, జనంలోకి జనసేన కార్యక్రమాలతో ప్రజల్లో తిరుగుతూ గ్రామ కమిటీలు నియమించడం, అనేక అంశాల మీద పార్టీ బలోపేతానికి కావాల్సిన, విధివిధానాలు ప్రజా సమస్యల పైన పరిష్కారమయ్యే స్థానిక సమస్యలకు మీద ప్రజలకు అనుగుణంగా వెళ్లాల్సిన విధానాలు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా జన సైనికులను సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ గ్రామస్థాయిలో బలమైన శక్తిగా ఎదిగే పార్టీగా యువత పెద్ద ఎత్తున అండగా వుంటూ, పేద వర్గాల కోసమే బడుగు బలహీన వర్గాల కోసమే వారి సమస్యల ఎజెండాగా వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ జనసేన పార్టీని నిర్మించిన ఆశయంతో వెళ్తామని వివరించారు. ఆ దిశగానే జనసేన పార్టీ కోసం నిత్యం మనం పాటుపడి మన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచన విధానాన్ని వనపర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరువ చేసే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ఆయన ఆలోచిస్తున్నా విధానాన్ని రాజకీయంగా వాళ్లకు కల్పిస్తున్న అవకాశాలను ప్రజలకు చేరవేసి భవిష్యత్తులో డబ్బుతో ముడిపడిన రాజకీయం కాకుండా సిద్ధాంతంతో ఒక స్వచ్ఛమైన రాజకీయ నాయకులను స్వచ్ఛందంగా ముందుకొచ్చే నాయకులని జనసేన పార్టీ ముందుండి నడిపిస్తుందని ఆ దిశగానే మనం ముందుకెళ్లాలని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో కార్యకర్తలని, రాజకీయ చైతన్యం కలిగిన యువకులను ఒక తాటిపైకి తీసుకొచ్చి ముందుకు తీసుకెళ్లే విధంగా వాళ్లను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దే విధంగా జనసేన పార్టీ వివిధ స్థాయి నాయకులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ ఇంచార్జీ లక్ష్మణ్ గౌడ్ గారు, ఉమ్మడి జిల్లా నాయకులు కొల్లాపూర్ కోఆర్డినేటర్ సాంబ శివుడు, వనపర్తి జిల్లా నాయకులు బాలకృష, రాకేశ్ రెడ్డి, సోషల్ మీడియా నాయకులు హేమవర్ధన్, ముఖ్య నాయకులు సురేష్ యాదవ్, ఉత్తేజ్, శరత్ గౌడ్, గోపాల్, అనిల్, మూర్తి నాయక్, విజయ్, సురేష్, కృష్ణ, శ్రీనివాస్, ప్రకాశ్, రామేష్, రఘు, మల్లి, పవన్ తదితరులు **పాల్గొన్నారు.**

# కల్తీ వంట నూనె వ్యాపారం గుట్టురట్టు..

### -మైలవరంలో అధికారుల తనిఖీలు

**టీ మీడియా, అక్టోబర్ 8,మైలవరం:** ఏపీలోని ఎన్?టీఆర్? జిల్లా, మైలవరంలో కొంతకాలంగా జరుగుతున్న కల్తీ నూనె వ్యాపారం గుట్టు రట్టయింది. గ్రామంలోని నూజివీడు రోడ్డులో కల్తీ నూనె తయారు చేసి విక్రయాలు సాగిస్తున్న ప్రదేశంపై రెవెన్యూ సిబ్బంది శనివారం దాడులు చేశారు. కల్తీ నూనె డబ్బాలను పరిశీలించారు. అప్పటికే తరలించేందుకు సిద్ధంగా ఉన్న కల్తీ నూనెలను తనిఖీ చేశారు. రెవెన్యూ సిబ్బంది వస్తున్నారన్న సమాచారంతో కొన్ని డబ్బాలలో నూనెను తయారీదారుడు అప్పటికే నెలపాలు చేయడం జరిగింది.నూనె నుండి భరించలేని దుర్వాసన వస్తుండటంతో రెవెన్యూ అధికారులు పరిశీలన చేసి పూర్తి వివరాలు సేకరించారు. తయారీదారుడిని తహసీల్దార్ వద్దకు తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే తయారు చేసిన కల్తీ వంట నూనెలను స్థానికంగా ఉన్న కొన్ని చిన్న, చిన్న టిఫిన్ సెంటర్లు, బేకరీ, సమోసా సెంటర్లకు సరఫరా చేసి కాసులు దండుకుంటున్నట్లు సమాచారం. కల్తీ నూనెలతో తయారు చేసిన ఆహారం (టిఫిన్) తిన్న వారు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇలాంటి ప్రబుద్ధులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశాం: వీఆర్‌వో**



కల్తీ నూనె విషయమై విఆర్ఓ తరుణ్ వివరణ కోరగా ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని తహసీల్దార్ శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తహసీల్దార్ ఆదేశానుసారం కల్తీ నూనె తయారు చేసి, విక్రయిస్తున్న వ్యక్తి నుండి స్టేట్?మెంట్? రికార్డ్ చేశామని, కల్తీ నూనె నిర్ధారణ కోసం పంపించామని, అదేవిధంగా నిందితుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కు సిఫార్సు చేసినట్టు తెలిపారు.

# సిటీలో మొదటి 'టీ' ఏటీఏం ప్రారంభం!

**టీ మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్:** నగరంలోని మొదటిసారిగా 'మనుషుల అవసరం లేకుండానే కృత్రిమ మేధస్సుతో పనిచేసే 'టీ' ఏటీఏంను ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ వేదికగా ప్రారంభించారు. నగరానికి చెందిన జెమ్ ఓపెన్‌క్యూబ్ సంస్థ ఆధ్వర్యంలో వెండింగ్ టెక్నాలజీలో నూతన ఒరవడితో రూపొందించిన ఈ 'టీ' ఏటీఏంను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి టీఎస్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వేద రజిని హాజరై, వినూత్నంగా తయారు చేసిన ఈ సాంకేతికతను అభినందించారు.ఈ సందర్భంగా జెమ్ ఓపెన్‌క్యూబ్ సీఈఓ పి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి మూలలో డబ్ల్యూటీసీ మెషీన్‌లను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం కేవలం లక్షా 67 వేల రూపాయలకే లభ్యమయ్యే కాఫీ, లెమన్ టీ, బాదం పాలు, బిస్కెట్‌లతో సహా మంచి నీటి బాటిల్‌లను అందించే 'డిజిటల్ చాయ్ ' లేదా 'చాయ్ ఏటీఎం' గా పిలువబడే ఈ యంత్రాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశామన్నారు. జెమ్ ఓపెన్‌క్యూబ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, ప్రకాష్ వేలుపుల, త్రిలోచన్ దువా, తారక రంగ రెడ్డి, వెకంట్రామిరెడ్డి, శ్యామ్




తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# వంగవీటి పెళ్లి ముహూర్తం ఖరారు

**టీ మీడియా, అక్టోబర్ 8,విజయవాడ:** కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా వారసుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా కృష్ణ పెళ్లికి ముహూర్తం ఖరారు అయింది. పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురానికి చెందిన జక్కం బాబ్జి శ్రీమతి అమ్మాణిల కుమార్తె పుష్పవల్లితో సెప్టెంబర్ 3వ తేదీన నిశ్చితార్థమైన విషయం తెలిసిందే. ఇప్పుడు వారి వివాహ ముహూర్తం ఖరారైంది. ఈనెల 22వ తేదీన విజయవాడ సమీపంలోని పోరంకిలోని మురళి రిసార్ట్‌లో వంగవీటి రాధాకృష్ణ, పుష్పవల్లిల వివాహం రాత్రి 7.59 గంటలకు జరగనుంది. కాగా ప్రస్తుతం వంగవీటి రాధాకఅష్ణ పెళ్లి కార్డు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వంగవీటి రాధా కృష్ణ విజయవాడ తూర్పు నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ తరపున తొలిసారి 2004లో గెలిచారు. 2009లో కూడా ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగి ఉంటే గెలిచి ఉండేవారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారించినా వినకుండా అప్పట్లో చిరంజీవి పెట్టిన



ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఆయన టీడీపీలో కొనసాగుతున్నారు.

మొదటి పేజీ తరువాయి....



## టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**టి మీడియా, అక్టోబర్ 8,హైదరాబాద్:**
జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. . హైదరాబాద్ లోని సంస్థ అధికారిక కార్యాలయం బస్ భవన్ లోని తన ఛాంబర్ లో ఆదివారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగాముత్తిరెడ్డియాదగిరిరెడ్డికసంస్థఎండీవీసీసజ్జనర్,ఇతరఉన్నతాధికార ులుశుభాకాంక్షలుతెలియజేసి..సన్మానించారు.బాధ్యతల స్వీకరణ అనంతరం చైర్మన్ ముత్తిరెడ్డి మాట్లాడుతూ.. అనుభవుజ్ఞులైన ఎండీ వీసీ సజ్జనర్, నేతృత్వంలో టీఎస్ఆర్టీసీ అన్ని విభాగాల్లో ముందుకు దూసుకుపోతోందని అన్నారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించిందని, తన శక్తి మేరకు సంస్థ వృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. సంస్థ ఉద్యోగులతో తాను ఒకరిగా సమిష్టిగా పని చేసి.. టీఎస్ఆర్టీసీ లాభాల బాటవైపునకు తీసుకెళ్తామని వివరించారు. టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా తనను నియమించిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి. రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్ తోపాటు చైర్మన్ యాదగిరి రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా ముత్తిరెడ్డి రెండేళ్ల పాటు కొనసాగనున్నారు.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండగా, ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో ముత్తిరెడ్డికి స్థానం లభించకపోవడం తెలిసిందే. కాగా, ముత్తిరెడ్డికి ముందు టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి వ్యవహరించారు. ఆయన పదవీకాలం ముగిసింది. ముత్తిరెడ్డి పదవీ స్వీకార కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## సుజన ఆర్ట్ క్రియేషన్ ఆధ్వర్యంలో అవార్డు ప్రధానం

**టీ మీడియా, అక్టోబర్ 8, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ లో సుజన ఆర్ట్ క్రియేషన్ వారి నుంచి 2023 చిత్రలేఖనం డాక్టర్ అబ్దుల్ కలాం భారతరత్న అవార్డు గ్రహీత అవార్డుగా అదివారం వనపర్తి జిల్లా వాసి ఎన్. కావేరి. ప్రేమ్ టైలర్ నానమోని మన్నెం కూతురు అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు చీఫ్ గెస్ట్ గా డాక్టర్ వేణుగోపాల చారి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.



## బతుకమ్మ చీరలు పంపిణీ

### - కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్

**టీ మీడియా, అక్టోబర్ 8,**
**వనపర్తి బ్యూరో :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దసరా పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలు మంజూరు కావడంతో ఆదివారం కేడిఆర్ 32 వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన స్థానిక కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, ఆర్ పి లు కళావతి, మంజుల వార్డు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం దసరా పండుగకు మహిళలకు ఇంటికి పెద్ద కొడుకు లాగా మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మహిళలకు చీరలు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. మహిళలు మళ్లీ టిఆర్ఎస్ పార్టీని దీవించాలని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి ఓటు వేసే ఆశీర్వదించాలని వారు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే వనపర్తి పట్టణంలో అభివృద్ధి జరిగిందని అన్నారు.



## ఆకలి తీర్చండి సారూ..

### -రోడ్డెక్కిన ఎస్సీ హాస్టల్ బాలికలు

**టీ మీడియా, అక్టోబర్ 8, చిట్యాల :** జయశంకర్ జిల్లా చిట్యాలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహం విద్యార్థులు అల్పాహారం, అన్నం కోసం ఆదివారం ఉదయం రోడ్డెక్కారు. పిల్లలకు సరిపడా భోజనం అందించడం లేదని, తాము అర్ధాకలితో అలమటిస్తున్నామని నిరసన చేపట్టారు.

తమకు అల్పారము, భోజనం అందించాలని, తమపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదనే కారణంగా ఇలా చేస్తున్నారని తెలిపారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని లేదని ఆరోపించారు. దీంతో తాము పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు తెలిపారు.

## మెరుపు వరదలతో తీవ్ర విషాదం..

వరదుల్లో చిక్కుకున్న పలువురిని భారత సైనిక సేనలు రక్షించాయి.ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు ప్రాంతంలో బుధవారం వేకువజామున కుంభవృష్టి కురిసింది. దీంతో తీస్తా నది నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. అదే సమయంలో చుంగ్‌థాంగ్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఎటుచూసినా 20 అడుగుల మేర వరద పారింది. పెద్దపెద్ద భవనాలే పేకమేడల్లా కుప్పకూలాయి. ఆకస్మిక వరదలతో.. చాలా రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అధికారిక సమాచారం మేరకు కుంభవృష్టి కారణంగా దాదాపు 41,870 మందిని నిరాశ్రయులను చేసింది.

### కొనసాగుతున్న రిస్క్యూ ఆపరేషన్..

కాగా వరదల్లో చిక్కుకున్న బాధితులను భారత సైనిక సేనలు పలుచోట్ల రక్షించాయి. ఉత్తర సిక్కింలోని చుంగ్‌తంగ్ ప్రాంతంలో 56 మందిని ఐటీబీపీ దళాలు కాపాడాయి. వీరిలో నలుగురు మహిళలు కూడా ఉన్నారు.

## ఆ ఎమ్మెల్యే ఎందుకు సైలెంట్

పడొద్దని సునీత చెప్పారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే ఎన్ని కార్యక్రమాలు చేసిన కూడా అధిష్టానం నుంచి రెస్పాన్స్ రాకపోవడంతో ఇక ఎమ్మెల్యే మదన్ రెడ్డి పార్టీ వీడుతాడు అని కాంగ్రెస్ లో జాయిన్ అవుతాడు అని జోరుగా ప్రచారం జరిగింది.ఇది మొదటికి మోసం వచ్చేలా ఉందని గ్రహించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి తాను పార్టీ మారడం లేదు.. బీఆర్ఎస్ లోనే ఉంటాను అని క్లారిటీ ఇచ్చేశాడు. అయితే గత కొద్ది రోజులుగా మదన్ రెడ్డిఒక్కసారిగా సైలెంట్ అయ్యాడు. ప్రగతి భవన్ నుంచి పిలుపు వచ్చినప్పటి నుంచి సైలెంట్ అయ్యాడు. టికెట్ కోసం ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని తన అనుచరులకు కూడా చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకీ ప్రగతి భవన్ నుంచి ఏ ఆదేశాలు వచ్చాయి, అసలు తమ నాయకుడికి మళ్లీ టికెట్ ఇస్తారా.? లేదా.? అన్న దానిపై ఎమ్మెల్యే మదన్ రెడ్డి అనుచరులు చర్చించుకుంటున్నారు. ఇంతకీ ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యేకు ఎలాంటి భరోసా వచ్చిందన్నది ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ సాగుతోంది.

# తెలుగు సినీ పాత్రికేయ చరిత్ర

ఒక్కోసారి వాస్తవానికి దూరంగా కొందరు జర్నలిస్టులు రాసిన వార్తలు దుమారం సఅష్టిస్తుంటాయి. నా మటుకు నేను కూడా కొన్ని వార్తల కారణంగా కలత చెందిన సందర్భాలు లేకపోలేదు. ఎప్పుడో వచ్చిన ఆ వార్తల తాలూకు ప్రభావం నేటికీ వెంటాడుతూనే ఉండటం బాధాకరం. మరోవైపు నా తప్పులను ఎత్తిచూపి, వాటిని నేను సరిదిద్దుకునేందుకు ప్రేరణ కలిగించిన గుడిపూడి శ్రీహరి వంటి జర్నలిస్టులు ఎంతోమంది లేకపోలేదు. అందుకే పెన్ను పవర్ కలిగిన జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిబింబిస్తూ బాధ్యతగా ముందుకు సాగినపుడు ఎందరికో స్ఫూర్తిదాయకమవుతుంది" అంటూ తన జీవితంలో తాను ఎదుర్కొన్న రెండు ఘటనలను ఈ కార్యక్రమంలో ఉదహరించారు. అలాగే తన మాటలలో రచయితల గురించి కూడా చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ..."నేను దర్శక, నిర్మాతలతో కూర్చుని మాట్లాడినప్పటికీ, అంతకన్నా ఎక్కువగా రచయితలతో కూర్చుని సంభాషిస్తుంటాను. గతంలో గొల్లపూడి, జంధ్యాల, సత్యమూర్తి, సత్యానంద్ వంటి వారితో తరచూ సంభాషించేవాడిని. అదే అలవాటు నేటికీ ఉంది. రచయితలకు, జర్నలిస్టులకు నా హఅదయంలో ప్రత్యేక స్థానం ఉంది. సందర్భానుసారం వారి గౌరవాన్ని మరింత ఇనుమడింప చేయాలన్న సంకల్పంతో వారి ఇళ్ల వద్దకే వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయి" అని అన్నారు.

ఇంకా చిరంజీవి మాట్లాడుతూ, "జర్నలిస్ట్ వినాయకరావు ఏ పుస్తకం రాసినా కూలంకషంగా చర్చిస్తూ, లోతుల్లోకి వెళ్లి రాయడం ఆయనకు అలవాటు..అలాగే అరుదైన ఫోటోలు సేకరిస్తుంటాడు. ముందు తరాలను దఅష్టి లో పెట్టుకుని అతను చేసే ప్రయత్నం అభినందనీయం..ఎన్టీఆర్ గారి గురించి, దాసరి గారి గురించి, కఅష్ణ గారి గురించి , నా గురించి ఎన్నో అరుదైన పుస్తకాలు రాశాడు. ఇలాంటి వాళ్ళ పుస్తకాలను రాసే ప్రయత్నాన్ని మానుకోకూడదు. నేను కూడా ఈ పుస్తకాన్ని కొంటున్నాను" అని అన్నారు.పుస్తక రచయిత, సీనియర్ జర్నలిస్ట్ వినాయకరావు మాట్లాడుతూ, "నేను రాసిన పన్నెండవ పుస్తకం ఇది. జర్నలిస్టులగా మన చరిత్రను మనం ఎందుకు చెప్పుకోకూడదు అన్న ఆలోచన నుంచి పుట్టిన పుస్తకం ఇది. టాకీ కాలం మొదలైనప్పట్నుంచి నాటి సినీ జర్నలిస్టుల మొదలుకుని నేటి సినీ జర్నలిస్టుల వరకు సమాచారాన్ని ఇందులో అందించాను. బి.కె. ఈశ్వర్, ట్రేడ్ గైడ్ వెంకటేశ్వరరావు వంటి వారు నాకు ఎంతో సహకారాన్ని అందించారు. ఈ పుస్తకాన్ని తీసుకుని రావడానికి నాలుగేళ్లు పట్టింది. సమాచార సేకరణ కోసం ఊళ్లు పట్టుకుని తిరిగి, కుటుంబానికి సమయం వెచ్చించలేక ఎంత కష్టపడ్డా, తగిన ప్రోత్సాహం లభించకపోవడం వల్ల ఇక నుంచి పుస్తకాలు రాయకూడదని నిర్ణయించుకున్నాను" అని అన్నారు. దీనిపై వెంటనే చిరంజీవి స్పందిస్తూ, మీ లాంటి వాళ్లు పుస్తకాలు రాయడం ఆపకూడదు. నిరాశ పడవద్దు. తప్పకుండా ఆర్థిక భారం పడకుండా స్పాన్సర్స్ దొరుకుతారు. మీ మాటను వెనక్కి తీసుకోవాలి" అని చిరంజీవితో పాటు అక్కడ ఉన్న జర్నలిస్టులు పట్టుబట్టడంతో వినాయకరావు తన మాటను వెనక్కి తీసుకుని మరో కొత్త పుస్తకానికి పూనుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ ప్రభు స్వాగతం పలుకగా... వినాయకరావు రాసిన వివిధ పుస్తకాలను వివరిస్తూ, ఈ పుస్తక విషయాలను మరో సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ సభలో ప్రస్థావించారు. చిరంజీవి ఇంటి ప్రాంగణంలో ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గన్నారు.

మొదటి పేజీ తరువాయి....

# హస్తినలో కాంగ్రెస్ ఆశావహులు

### 10 సీట్లు కోరుతున్న 'కమ్మ' ఐక్య వేదిక

సినిమా, మీడియా, పారిశ్రామిక రంగాలతో పాటు వివిధ రంగాల్లో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న 'కమ్మ' సామాజికవర్గం సైతం తమకు కనీసం 10 అసెంబ్లీ సీట్లు, 2 పార్లమెంట్ సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తోంది. 'తెలంగాణ కమ్మవారి రాజకీయ ఐక్య వేదిక' పేరుతో గత కొద్ది రోజుల నుంచి ఢిల్లీలో ఆ వర్గం నేతలు మంతనాలు సాగిస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి, ఫైర్ బ్రాండ్ ఇమేజ్ కల్గిన రేణుక చౌదరి నేతృత్వంలో 'కమ్మ' వర్గం నేతలు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ కే. మురళీధరన్‌ను వరుసగా కలిశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కాంగ్రెస్ పార్టీ తమ వర్గానికి ప్రాతినిథ్యం కల్పించడం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత తెలంగాణలో పరిస్థితులు మారాయని, 'కమ్మ' వర్గం ఓటర్లు 'బీఆర్ఎస్'కు దూరమై కాంగ్రెస్‌కు దగ్గరయ్యారని సూత్రీకరిస్తున్నారు. రిజర్వుడు నియోజకవర్గాల్లో సైతం రాజకీయంగా పలుకుబడి తమకు ఉందని, మొత్తం రాష్ట్రంలో 30-40 నియోజకవర్గాల్లో ప్రభావవంతంగా ఉన్నామని వెల్లడిస్తున్నారు. 2019 తర్వాత రాష్ట్రంలోకి వలసలు పెరిగి తమ వర్గం ఓటర్ల సంఖ్య కూడా పెరిగిందని వారంటున్నారు. మొత్తంగా సుమారు 6 శాతం ఓటర్లు తమ వర్గం నుంచి ఉన్నారని చెబుతున్నారు.

### టికెట్ల వేటలో ఎన్ఆర్ఐలు

కాంగ్రెస్ టికెట్ల కోసం కులాలు, వర్గాలు, సంఘాలవారిగా డిమాండ్ చేస్తున్నవారు ఓవైపు ఉండగా.. మరోవైపు ఎన్ఆర్ఐలు సైతం టికెట్లు ఆశిస్తూ ప్రయత్నాలు సాగిస్తున్నారు. వారిలో ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 'పాలకుర్తి' నియోజకవర్గంలో టికెట్ కోసం పోటీపడుతున్న ఇద్దరూ ఎన్ఆర్ఐలు కావడం విశేషం. వారిలో ఒకరు ఝాన్సి రెడ్డి కాగా మరొకరు యెర్రంరెడ్డి తిరుపతి రెడ్డి. ఇద్దరిలో ఝాన్సీ రెడ్డి భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ ఇంకా ఆమెకు దక్కలేదని సమాచారం. భారత పౌరసత్వం లేకుండా ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆస్కారం ఉండదన్న విషయం తెలిసిందే. అందుకే తనకు దక్కకుండా తన కోడలు మామిడాల యశశ్వినికి టికెట్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. వరంగల్ ఎన్ఐటీ నుంచి కెమిస్ట్రీలో పీహెచ్‌డీ పొంది, అమెరికాలో కొన్నాళ్లు నివసించి తిరిగొచ్చి తిరుపతి రెడ్డి ఈ స్థానం నుంచి తనకే టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. అమెరికాలో ఉన్నప్పుడు సైతం ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్‌లో చురుగ్గా వ్యవహరించి సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశానని గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నానని, పార్టీ కోసం నిబద్ధతతో ఉన్న తనలాంటివారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

### ఓయూ జేఏసీ నేతలకు చోటేది?

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి ఉద్యమించిన ఓయూ జేఏసీ విద్యార్థులకు చోటేదని నాటి విద్యార్థి సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరుగుతున్న కాంగ్రెస్ వార్ రూమ్ ఎదుట మానవతా రాయ్ నేతృత్వంలో ఓయూ జేఏసీ నేతలు ఏకంగా ధర్నా చేపట్టి మరీ డిమాండ్ చేస్తున్నారు. హీనపక్షంలో తమకు కనీసం 5 సీట్లైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. యువతకు ప్రాధాన్యతనివ్వాలన్న రాహుల్ గాంధీ సూచనలను స్క్రీనింగ్ కమిటీ పరిగణలోకి తీసుకుని తమకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం ప్రకారమే రిజర్వుడు నియోజకవర్గాలు ఉన్నప్పటికీ.. వాటిలోనూ తీవ్రమైన పోటీ నెలకొంది. తమకు అనుకూలంగా ఉండే నేతలకు టికెట్లు ఇప్పించుకోవాలన్న ప్రయత్నాల్లో టీపీసీసీ సీనియర్ నేతలు ఎవరికివారు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నేతలు రిజర్వుడు స్థానాల్లోనూ తమ పట్టు నిలబెట్టుకోవాలని చూస్తున్నారు. మొత్తంగా ఇన్ని డిమాండ్ల మధ్య అందరికీ తగిన చోటు కల్పిస్తూ అభ్యర్థులను ఎంపిక చేయడం కాంగ్రెస్ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది

# ఏసీబీ జాయింట్ డైరెక్టర్ బదిలీ

### గతంలో సిట్ చీఫ్‌గా ఉన్నప్పుడూ బదిలీ

గతంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు వ్యవహారంలో కూడా సిట్ చీఫ్‌గా పని చేసిన ఏఆర్ శ్రీనివాస్, ఆ కేసులో దాదాపు 100 మందికి పైగా అరెస్ట్ చేశారు. ఈ కేసు కీలక దశలో ఉన్న సమయంలోనే అప్పటి సిట్ ఛీఫ్ గా ఉన్న ఏఆర్ శ్రీనివాస్‌ను ప్రభుత్వం బదిలీ చేసి ఏసీబీ జాయింట్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చింది. పోస్టింగ్ ఇచ్చిన ఆరు నెలలకే మరొకసారి ఆయనను బదిలీ చేయడం వివాదాస్పదంగా మారింది. ముక్కుసూటి మనిషిగా.. స్టైట్ ఫార్వర్డ్ వ్యక్తిగా.. పేరుపొందిన ఏఆర్ శ్రీనివాస్‌ను ఆరునెల వ్యవధిలో రెండుసార్లు బదిలీ చేయడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అది అవినీతి నిరోధక శాఖలో పని చేస్తున్న శ్రీనివాస్ లాంటి వ్యక్తిని ఏసీబీలో యాక్టివ్‌గా పనిచేస్తున్నాడని ఏకైక నెపంతో బదిలీ చేశారని ఐపీఎస్ సర్కిల్‌లో మాట్లాడుకుంటున్నారు. ఏదీఏమైనా ఎన్నికలకు కొద్ది రోజుల ముందు.. షెడ్యూల్ మరొక 24 గంటల్లో వస్తుందన్న నేపథ్యంలో.. ఆదివారం ఐపీఎస్సీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.